TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 115 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, మార్చి 26, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తా

- ఆడబిడ్డల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తా
- వైసిపి అరచాకాలకు అడ్డుకట్ట వేస్తా
- దేశం గర్వించేలా కుప్పంను తీర్చిదిద్దుతా
- మద్యంతో జగన్ దోపిడీకి పాల్పడ్డారు
- కుప్పం సభలో చంద్రబాబు వెల్లడి





2

**కుప్పం, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. సోమవారం కుప్పంపర్యటనలో భాగంగా ఆయన మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. దేశం గర్వించేలా కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. వైసీపీ హయాంలో చీకటి వ్యాపారాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. 'డబ్బుకు కక్కుర్తి పడి విదేశాల నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితికి వచ్చారు. టీడీపీ హయాంలో అక్రమార్కులు రాష్ట్రంలోకి రావడానికే భయపడ్డారు. అలాంటిది ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉందా.? అంటూ నిలదీశారు. అవసరమైతే ఆడబిడ్డల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని చంద్రబాబు తెలిపారు.

# బిజెపిలో చేరిన గాలి జనార్ధన్ రెడ్డి

- పార్టీని విలీనం చూస్తూ ప్రకటన



**బెంగళూరు,మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

మూడోసారి అధికారం దక్కించుకోవాలని బిజెపి..లోక్ సభ ఎన్నికల్లో పక్కా వ్యూహంతో అడుగులేస్తోంది. ఈ క్రమంలో పలువురు ముఖ్య నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇప్పటికే పలువురు ఇతర పార్టీల నాయకులు బిజెపిలోకి వెళ్లి కండువా కప్పుకున్నారు. తాజాగా కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి సొంత గూటికి వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం మల్లేశ్వరంలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర నేతల సమక్షంలో గాలి జనార్ధన్ రెడ్డి కమలం పార్టీలో చేరబోతున్నానని వెల్లడించారు. తన పార్టీ.. కల్యాణ రాజ్య ప్రగతి పక్ష(కేఆర్‌పీపీ)ని బిజెపిలో విలీనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనతోపాటు పార్టీ నేతలంతా బిజెపిలో చేరుతారని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో హోంమంత్రి అమిత్ షాని కలిశారు. ఈ సందర్భంగా బిజెపిలో తన పార్టీ విలీన అంశంపై అమిత్ షాతో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది. బిజెపికి బయట నుంచి మద్దతు ప్రకటించడం కంటే పార్టీని విలీనం చేయడానికి నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారని గాలి జనార్ధన్ రెడ్డి తెలిపారు. బిజెపి అనేది మా రక్తంలోనే ఉందని.. మళ్లీ పార్టీలో చేరి సాధరణ కార్యకర్తగా పని చేస్తానన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అయ్యేందుకు తాము కృషి చేస్తామని ఆయన చెప్పారు.


## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746


## పార్లమెంట్‌కు మాజీ సిఎం కిరణ్ కుమార్

**న్యూఢిల్లీ,మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఐదో జాబితాను బీజేపీ అధిష్టానం ఆదివారం రాత్రి విడుదల చేసిన జాఇతాలో మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డికి చోటు దక్కింది. రాజంపేట నుంచి ఆయన పోటీ చేస్తారు. అలాగే బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి రాజమహేంద్రవరం నుంచి పోటీ పడతారు. ఇక్కడి నుంచి సీటు ఆశించిన మాజీ పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు నిరాశే మిగిలింది. ఏపీలో టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా బీజేపీకి 6 లోక్ సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. ఈ క్రమంలో రాష్ట్రం నుంచి పోటీ చేసే ఎంపీ అభ్యర్థులను ప్రకటించింది. తెలంగాణలోని రెండు ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. రాజమహేంద్రవరం – పురంధేశ్వరి, అనకాపల్లి – సీఎం రమేశ్, అరకు – కొత్తపల్లి గీత, రాజంపేట – కిరణ్ కుమార్ రెడ్డి, తిరుపతి (ఎస్సీ) – వరప్రసాద్, నరసాపురం – శ్రీనివాస్ వర్మకు కేటాయించారు. తెలంగాణలో 2 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను బీజేపీ అధిష్టానం ఖరారు చేసింది. వరంగల్ (ఎస్సీ) స్థానానికి ఆరూరి రమేష్, ఖమ్మం నుంచి తాండ్ర వినోద్ రావుకు టికెట్లు కేటాయించారు.

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్



**హైదరాబాద్,మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్‌ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. బాబూ మోహన్ కొద్ది రోజుల క్రితమే ప్రజా శాంతి పార్టీలో చేరారు. బిజెపి పార్టీ పెద్దల వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పార్టీ తనని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బాబూ మోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ చేతిలో ఘోరంగా ఓటమి చెందారు. బీఆర్ఎస్ నుంచి చంటి క్రాంతి కిరణ్ రెండో స్థానంలో నిలువగా బాబూ మోహన్ మూడో స్థానానికే పరిమితమయ్యారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన వరంగల్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి బిజెపి నిరాకరించింది. దీంతో ఆయన ప్రజాశాంతి పార్టీలో చేరారు. ఆయన వరంగల్ నుంచి ఎంపిగా పోటీ చేసే అవకాశం ఉంది.


## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికెట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికెట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# లండన్‌లో.. రోడ్డు ప్రమాదం

**నీతి ఆయోగ్ మాజీ ఉద్యోగి చీస్తా కొచ్చర్ దుర్మరణం**

**లండన్, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

నీతి ఆయోగ్ మాజీ ఉద్యోగి చీస్తా కొచ్చర్ (33) లండన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో కొచ్చర్ పీహెచ్‌డీ చేస్తున్నారు. యూనివర్సిటీ నుంచి ఇంటికి సైకిల్‌పై వస్తుండగా వెనక నుంచి వచ్చిన ట్రక్ బలంగా ఢీ కొంది. తీవ్ర గాయాలైన కొచ్చర్ అక్కడికక్కడే మృతిచెందారు. కొచ్చర్ మృతిని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'లైఫ్ ప్రోగ్రామ్‌లో చీస్తా కొచ్చర్ తమతో కలిసి పనిచేసింది. లైఫ్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేసేందుకు లండన్ వెళ్లింది. జీవితంలో మరింత ఉన్నత స్థానంలోకి వెళ్లాల్సిన సమయంలో విషాద ఘటన జరిగింది. చీస్తా కొచ్చర్ తెలివైంది, ధైర్యవంతురాలు. త్వరగా మనల్ని వదిలి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది అని' ఎక్స్‌లో అమితాబ్ కాంత్ పోస్ట్ చేశారు. మార్చి 19వ తేదీన చెత్త తీసుకెళ్లే ట్రక్ కొచ్చర్‌ను ఢీ కొంది. ఆ సమయంలో ఆమె భర్త అక్కడే ఉన్నాడు. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. తీవ్ర గాయాలు కావడంతో కొచ్చర్ అక్కడికక్కడే మృతిచెందారు. 'లండన్‌లో చీస్తా కొచ్చర్ కాలేజీ నుంచి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ ఘటన తమ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది అని' చీస్తా కొచ్చర్ తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్పీ కొచ్చర్ లింక్‌డిన్‌లో రాసుకొచ్చారు. గత ఏడాది సెప్టెంబర్‌లో చీస్తా దంపతులు లండన్ వెళ్లారు. అంతకుముందు గురుగ్రామ్‌లో నివసించారు. ఢిల్లీ యూనివర్సిటీ, అశోక వర్సిటి, యూనివర్సిటీస్ ఆఫ్ పెన్సిల్వేనియా, చికాగోలోనూ చీస్తా కొచ్చర్ చదువుకున్నారు. 2021-23 వరకు నీతి ఆయోగ్‌లో నేషనల్ బిహేవియరల్ ఇన్ సైట్స్ విభాగంలో సీనియర్ సలహాదారుగా పనిచేశానని చీస్తా కొచ్చర్ లింక్‌డిన్ ప్రొఫైల్‌లో రాసుకున్నారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో ఆమె పీహెచ్‌డీ చేస్తున్నారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గతంలో ఆమె నీతి ఆయోగ్‌కు సంబంధించిన ఓ ప్రాజెక్టు కోసం పనిచేశారు. చేష్ఠా కొచ్చర్ నీతి ఆయోగ్‌లో 'లైఫ్' ప్రోగ్రాంపై పనిచేశారు. బిహేవియరల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేయడానికి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు వెళ్లారు. సైక్లింగ్ చేస్తుండగా.. జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. చాలా తెలివైన వ్యక్తి. ధైర్యవంతురాలు. చాలా త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని అమితాబ్ కాంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మార్చి 19న ఎల్ఎస్ఈ నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా.. ఓ ట్రక్కు ఢీకొన్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమె భర్త ప్రశాంత్ కొంత దూరంలోనే ఉన్నారు. వెంటనే వచ్చి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా.. అప్పటికే మృతి చెందారు. ఆమె తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌పీ కొచ్చర్ (రిటైర్డ్) మృతదేహాన్ని తీసుకురావడానికి లండన్‌కు చేరుకున్నారు. గురుగ్రామ్‌లో నివాసముండే చేష్ఠా.. సెప్టెంబరులోనే పీహెచ్‌డీ కోసం అక్కడికి వెళ్లారు. గతంలో ఆమె దిల్లీ విశ్వవిద్యాలయం, అశోక యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, షికాగో విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించారు. 2021-23 మధ్య నీతి ఆయోగ్‌లోని నేషనల్ బిహేవియరల్ ఇన్‌సైట్స్ యూనిట్‌లో సీనియర్ సలహాదారుగా సేవలందించారు.

## సజ్జలను వెంటనే తొలగించండి

**ఈసీకి ఫిర్యాదు చేసిన టీడీపీ**

**అమరావతి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి తీరుపై టీడీపీ మండిపడింది. ప్రభుత్వ పదవిలో కొనసాగుతున్న ఆయన రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అతనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. సజ్జల రామకృష్ణా రెడ్డి గత ఐదేళ్లుగా వైసీపీ కార్యకర్తలా పనిచేస్తున్నారని ఆరోపించారు.ఏపీ ప్రభుత్వం సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పదవిలో కొనసాగుతున్న సజ్జల రాజకీయాలు మాట్లాడుతున్నారని అచ్చెన్న ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వం జీతం తీసుకుంటూ ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని అచ్చెన్నాయుడు ఏపీ సీఈఓ ముఖేశ్ కుమార్ మీనాకు లేఖ రాశారు ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలవుతున్నా సరే.. సజ్జల ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్లు పెట్టి ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారుల ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని టీడీపీ డిమాండ్ చేసింది.

## ఏప్రిల్ 5నుంచి ఏపీ బీజేపీ ఎన్నికల ప్రచారం

**అమరావతి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఈ సారి తెలుగుదేశం-జనసేన పార్టీలతో జట్టు కట్టి పోటీ చేస్తోంది భారతీయ జనతా పార్టీ (బీజేపీ).. అయితే.. ఇప్పటికే తాము పోటీ చేస్తున్న ఆరు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ.. ఇక, 10 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు కొనసాగుతోంది.. మరోవైపు.. ఎన్నికల ప్రచారంపై ఫోకస్ పెడుతోంది బీజేపీ.. ఈ రోజు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో సమావేశం అయ్యారు ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి.. ఎన్నికల ప్రచారంపై ముఖ్య నేతలతో చర్చిస్తున్నారు.. నిన్ననే ఆరు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ. నేడో, రేపో మిగతా 10 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించనుంది..ఇక, వచ్చే నెల (ఏప్రిల్) 5వ తేదీ నుంచి బీజేపీ ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుంది. రాజమండ్రి నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి.. ఏపీలో ప్రచారంలో భాగంగా బీజేపీ నిర్వహించనున్న సభలకు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరుఅయ్యేలా ప్లాన్ చేస్తున్నారు.. కేంద్రమంత్రులు, జాతీయ నేతలు ఇచ్చే సమయానికి అనుగుణంగా.. వారు ఎక్కడ పాల్గొంటే బాగుంటుంది అనేదానిపై సమాలోచనలు చేస్తోంది ఏపీ బీజేపీ.. మరోవైపు.. టీడీపీ-జనసేనతో కలిసి ఉమ్మడిగా నిర్వహించే సభలపైనే చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఈ సభలకు బీజేపీ కీలక నేతలను రంగంలోకి దించే అవకాశం ఉంది.

# మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తా





**ఆడబిడ్డల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తా**
**వైసిపి అరచాకాలకు అడ్డుకట్ట వేస్తా**
**దేశం గర్వించేలా కుప్పంను తీర్చిదిద్దుతా**
**మద్యంతో జగన్ దోపిడీకి పాల్పడ్డారు**
**కుప్పం సభలో చంద్రబాబు వెల్లడి**

**కుప్పం, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. సోమవారం కుప్పంపర్యటనలో భాగంగా ఆయన మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. దేశం గర్వించేలా కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. వైసీపీ హయాంలో చీకటి వ్యాపారాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. 'డబ్బుకు కక్కుర్తి పడి విదేశాల నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితికి వచ్చారు. టీడీపీ హయాంలో అక్రమార్కులు రాష్ట్రంలోకి రావడానికే భయపడ్డారు. అలాంటిది ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉందా.? అంటూ నిలదీశారు. అవసరమైతే ఆడబిడ్డల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని చంద్రబాబు తెలిపారు. దేశంలో ఆడబిడ్డల గురించి మాట్లాడిన తొలి పార్టీ టీడీపీ అని.. వారికి ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. 'తల్లిదండ్రులు ఆస్తి ఇవ్వకపోతే పోరాడి మరీ కోర్టుకు వెళ్లి తెచ్చుకునే హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల్లో చైతన్యం తీసుకొచ్చాం. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇవ్వాలని ఆలోచన చేసిందే టీడీపీ. 2 కోట్ల మంది మహిళలకు హామీ ఇస్తున్నా. మహిళల ఆదాయం రెట్టింపు చేస్తాం. జగన్ లా రూ.10 ఇచ్చి రూ.100 లాగడం కాదు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచుతాం. అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అకౌంట్ లో వేస్తాం' అని హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా పైకి రావాలంటే ఇంటికి 2 ఆవులు ఇవ్వాలనుకున్నా మని.. అప్పుడు దీనిపై అవహేళన చేశారని చంద్రబాబు గుర్తు చేశారు. కుప్పంలో వెయ్యి లీటర్లతో ప్రారంభమైన పాల సేకరణ.. ఇప్పుడు 4 లక్షల లీటర్లకు చేరుకుంది. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం ఇంటింటికీ మరుగుదొడ్లు కట్టించామని అన్నారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్ముతూ ఆడబిడ్డల మంగళసూత్రాలను వైసీపీ ప్రభుత్వం తెంచేస్తోందని విమర్శించారు. జగన్ పాలనలో రూ.60 మద్యం ధర రూ.200 అయ్యిందని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వస్తే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని అన్నారు. కుప్పంలో రాళ్లు, మట్టిని కూడా అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది కౌరవ సభ అని.. దానిని గౌరవ సభ చేశాకే మళ్లీ అక్కడ అడుగు పెడతామని అన్నారు. కుప్పంలో లక్ష మెజార్టీ సాధించేందుకు టీడీపీ కార్యకర్తలు కృషి చేయాలని.. అందరిదీ అదే లక్ష్యం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. వైసీపీకీ ఓటు వేయాలని అడిగిన వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని ధ్వజమెత్తారు. 75 శాతం ఓట్లు పడేలా కృషి చేయాలని సూచించారు. కుప్పంలో పర్యటన తెలుగుదేశం స్థాపించినప్పటి నుంచి కుప్పంలో తిరుగులేని విజయం సాధిస్తున్నామని చంద్రబాబు అన్నారు. బడుగు, బలహీనవర్గాలే పార్టీకి బలమని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల పర్యటనకు ముందు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం కోసం వచ్చానని చెప్పారు. కుప్పంలో హింస, దోపిడీ రాజకీయాలు చేస్తున్నారని, పుంగనూరు నుంచి వచ్చిన వ్యక్తి దోచుకున్న డబ్బు మొత్తాన్ని కక్కిస్తానని అన్నారు. ఇప్పటిదాకా మీరు నాపై ఏడుసార్లు అభిమానం చూపించారు. కుప్పంలో వైకాపా అభ్యర్థికి ఈసారి డిపాజిట్లు కూడా రాకూడదు. నియోజకవర్గ అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం అడ్డుపడింది. కుప్పానికి హంద్రీనీవా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తెదేపా కూటమి ప్రభుత్వానిది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక పోలీసులతో వారిని నియంత్రిస్తాం. ఎన్నికలు సజావుగా జరగనివ్వాలని రౌడీలను హెచ్చరిస్తున్నా. తెదేపా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా.. జైలు నుంచి బయటికి రాగానే పార్టీ జెండా మోయడం ఆపలేదు. వైకాపా నాయకులు యథేచ్ఛగా గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారు. 'కేజీయఫ్' తరహాలో శాంతిపురంలో గ్రానైట్ తవ్వేశారు. ఈసారి కుప్పంలో తెదేపాకు లక్ష మెజార్టీ లక్ష్యం. పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నా' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉద్యోగులకు మళ్లీ పీఆర్సీ ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వానికి భయపడవొద్దని ఉద్యోగస్థులకు ఆయన సూచించారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముందుకు రాకుంటే ఉద్యోగస్థులే ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పోలీసులకు ఎవరూ భయపడవొద్దని అన్నారు. ఇక ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తాను తీర్చుతానని చంద్రబాబు భరోసారి ఇచ్చారు. ఉద్యోగుల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, హక్కుల కోసం ఉద్యోగులు కృషి చేయాలన్నారు. 'ఉద్యోగస్థులారా.. ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం ముందుకు రండి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయని జగన్ సర్కారుపై చంద్రబాబు మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి చిత్త శుద్ధితో పనిచేసి ఉంటే రాష్ట్రంలోకి డ్రగ్స్, గంజాయి వచ్చి ఉండేవా? అని ప్రశ్నించారు. డ్రగ్స్‌ను ఈ విధంగా వదిలిపెడితే ఒక జనరేషన్ భవిష్యత్ నాశనం అవుతుందని విచారం వ్యక్తం చేశారు. చాలా మంది జీవితాలు నాశనం అయ్యే పరిస్థితులు చూడాల్సి వస్తుందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఇలాగే కొనసాగితే జాతి మొత్తం నిర్వీర్యం అవుతుందని అన్నారు. నాలుగేళ్లుగా గంజాయికి వ్యతిరేకంగా పోరాడుతున్నాను. గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్ నుంచి డ్రగ్స్ వచ్చాయి. విజయవాడ అడ్రస్‌తో వచ్చాయి. వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులకు లింకులు ఉన్నాయని ఆ రోజే నేను చెప్పాను. చర్యలు తీసుకోలేదు కదా.. తెలుగుదేశం ఆఫీస్‌పైనే దాడి చేశారు. మావాళ్లను కొట్టారు. డీజీపీ అఫీస్‌కు కూతవేటు దూరంలోనే నేరాలు జరుగుతున్నాయని చంద్రబాబు ఫైర్ అయ్యారు. కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో టీడీపీని గెలిపించాలని కుప్పం ఓటర్లు లక్ష్యంగా పెట్టుకున్నారని చంద్రబాబు అన్నారు. కుప్పం ప్రజలకు తాను ఎంతో రుణపడి ఉన్నానని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. 40 ఏళ్లలో చేసే అభివృద్ధిని ఐదేళ్లలోనే చేసి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో ప్రతి ఒక్కరూ నష్టపోయారని, రాష్ట్రంలో ఏ ఒక్కరికీ రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. పేదలే తన మతం.. కులం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పేదలు, మంచివాళ్లు ఎక్కడ ఉంటే అక్కడ తాను పోటీ చేస్తానని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో ఎన్నో హింసా రాజకీయాలు చేశారని వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అన్నం పెట్టే 'అన్నా క్యాంటీన్ల'ను రద్దు చేశారని, కులాలు, మతాలు చూసి ఎన్నికల్లో కొందరు పోటీచేస్తారని విమర్శించారు. 'ఇక నుంచి మీ ఆటలు సాగవు. ఇన్నాళ్లూ పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేశారు. ఇక నుంచి పోలీసులు ఎన్నికల అధికారులు చెప్పినట్టు చేస్తారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రౌడీయిజం చేశారు. ఖబర్దార్ జాగ్రత్తగా ఉండండి.. ఎన్నికలను సజావుగా సాగనివ్వండి' అంటూ అధికార పక్షాన్ని చంద్రబాబు హెచ్చరించారు.

'వచ్చే ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు నాదే. వై నాట్ 175 అని జగన్ అంటున్నారు. వై నాట్ పులివెందుల.. అని నేను పిలుపునిస్తున్నా. రాష్ట్ర విభజన తర్వాత ఒంటిమిట్టను నేనే అభివృద్ధి చేశా. ఆ తర్వాత దాని చుట్టుపక్కల భూముల రేట్లు పెరిగాయి. రికార్డులు మార్చేసి పేదవాళ్ల భూములు లాక్కుంటున్నారు. వైకాపా నేతల వేధింపుల వల్లే సుబ్బారావు కుటుంబం చనిపోయింది. ఆయన కుమార్తెకు భరోసా ఇచ్చా. భూమి అప్పగిస్తామని చెప్పా. భూముల కోసం ఎన్ఆర్ఐను వేధించారు. మన భూమి, స్థలాలను కాపాడుకునేందుకు ఇన్ని బాధలు పడాలా? నంద్యాలలో అబ్దుల్ సలాం ఎంతో మనోవేదనతో చనిపోయాడు. అరాచకాలకు అడ్డుకట్టవేయాలంటే తెదేపా అధికారంలోకి రావాలి' అని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణెళి తెదేపా, భాజపా, జనసేన పార్టీల అజెండా అని చంద్రబాబు అన్నారు. 'రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సాయం అవసరం. ఈసారి 160 అసెంబ్లీ, 24 లోక్‌సభ స్థానాలు గెలవాలి. మేం అధికారంలోకి వచ్చాక రూ.4వేల పింఛను ఇంటివద్దకే తెచ్చి ఇస్తాం. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను కాపాడింది మన పార్టీయే. వక్ఫ్ బోర్డు ఆస్తులు రక్షించాం. ప్రతి నియోజకవర్గానికి ప్రణాళిక తయారు చేసి అభివృద్ధి చేస్తాం' అని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు రెండు రోజుల పాటు కుప్పంలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం కుప్పం చేరుకున్న ఆయనకు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కొత్తపేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం, పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం అందించారు. మరోవైపు, పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆయన వాహనాన్ని పార్టీ శ్రేణులు చుట్టుముట్టాయి. పరిసరాల్లో అంతగా పోలీసులు లేకపోవడంతో మహిళలతో ముఖాముఖిలో పాల్గొనేందుకు చంద్రబాబు వాహనం దిగి వెళ్లగా ఇబ్బంది పడ్డారు. పరిసరాల్లో అంతగా పోలీసులు లేరని.. అతి సాధారణ భద్రత కల్పించడంపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గొర్రెల స్కామ్‌లో ముమ్మర దర్యాప్తు

**మూడోరోజు కొనసాగిన విచారణ**

**హైదరాబాద్, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

గొర్రెల స్కామ్ కేసులో ఏసీబీ విచారణ ముమ్మరంగా సాగుతోంది. సోమవారం ఉదయం బంజారాహిల్స్ ఏసీబీ ప్రధాన కార్యాలయంలో మూడో రోజు విచారణ ప్రారంభమైంది. జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను మూడో రోజు ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. గొర్రెల స్కామ్‌కు సంబంధించి ఇద్దరి స్టేట్మెంట్‌ను అధికారులు రికార్డ్ చేశారు. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖలోని మరికొందరి పాత్రపైనా ఏసీబీ ఆరా తీస్తోంది. ప్రైవేట్ కాంట్రాక్టర్ మొయిదుద్దీన్‌కు.. నిందితులకు గల సంబంధాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. సుమారు రెండు కోట్ల పది లక్షల రూపాయలను బినామీ ఖాతాల్లోకి దారి మళ్లించినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. మొత్తం ఐదు రోజుల పాటు అంజిలప్పను ఏబీబీ విచారించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీ విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. సాయంత్రం 6 గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది. కాగా..గత ప్రభుత్వంలో వివిధ శాఖలు, పథకాల్లో జరిగిన అవినీతిపై రేవంత్ సర్కార్ దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గొర్రెల పంపిణీ పథకంలోనూ భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది. జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై.. నకిలీ పత్రాలు, బ్యాంక్ ఖాతాలు సృష్టించి.. సుమారు రూ. 2.10 కోట్ల ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించారు. ఈ స్కామ్ ఈ ఇద్దరు అధికారులు కీలక పాత్ర పోషించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అంతకుముందు కూడా పలువురు ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## భద్రాద్రిలో కళ్యాణోత్సవ శోభ

**భద్రాచలం, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాముల కళ్యాణ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆ నీలిమేఘశ్యాముడు సోమవారం పెళ్లి కొడుకు అయ్యాడు. కళ్యాణ పనుల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో డోలోత్సవం, అనంతరం వసంతోత్సవం నిర్వహించారు. ముత్తైదువులు ఈరోజు పసుపు కొట్టి పనులు ప్రారంభించి కళ్యాణ తలంబ్రాలు కలిపారు. ఏప్రిల్ 17న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగనుంది. మిథిలా స్టేడియంలో అభిజిత్ లగ్నాన సీతారాముల కల్యాణం అంగరంగ వైభంగా సాగనుంది. భక్త శ్రీరామదాసు చేయించిన ఆభరణాలను అలంకరించుకుని రామయ్య పెండ్లికొడుకుగా, సీతమ్మ పెండ్లికుమార్తెగా దర్శనమిస్తారు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలిరానున్నారు. మరోవైపు భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో ఏప్రిల్ 17 న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, 18 న జరుగ నున్న పట్టాభిషేకం వీక్షించే భక్తుల సౌకర్యార్థం సెక్టార్ టికెట్‌లను అందుబాటులో ఉంచారు. దేవస్థానం వెబ్సైట్‌లో అధికారులు సెక్టార్ టికెట్‌లను అందుబాటులో ఉంచారు. 7500/-, 2500/-, 2000/-,1000/- , 300/- ల టిక్కెట్లు లో అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । మార్చి । 27 । 2024

జనరల్ న్యూస్ 03

# అంతరాష్ట్ర మోటార్ సైకిల్‌ల దొంగ అరెస్ట్





- మోటార్ సైకిల్ చోరీ ని చేదించిన వెల్దుర్తి పోలీసులు
- స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఖాజా ను అభినందించిన జిల్లా ఎస్పీ
- ఒకరు అరెస్ట్ ఇద్దరు పరారీ

**వెల్దుర్తి/ కర్నూలు, మార్చి 25 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు పత్తికొండ డిఎస్పి శ్రీనివాసరెడ్డి సూచనలతో వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్ఐ ఎం చంద్రశేఖర్ రెడ్డి వారి సిబ్బంది తో కలిసి కర్నూల్ స్పెషల్ బ్రాంచ్ అధికారుల సమాచారం మేరకు క్రిష్ణగిరి మండలం ఎరుకల చెరువు గ్రామంలో ఒక షెడ్డులో దాచిన దొంగలించబడిన మోటార్ సైకిళ్ల ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన దర్శినేని నాగభూషణ్ ఎస్/ఓ బాలరాజు (వయస్సు23) అంతరాష్ట్ర మోటార్ సైకిల్ ల దొంగ ను అరెస్టు చేసి విచారించగా అనంతపురం టౌన్ నందు మరియు నంద్యాల జిల్లా నందివర్గం మరియు నందికొట్కూరులో వెల్దుర్తి లో మరియు ఇతర జిల్లాల నుండి 16 మోటార్ సైకిల్ లను దొంగలించి ఇక్కడ దాచిపెట్టినట్లు వీటిని అమ్మడానికి కృష్ణగిరి మండలం ఎరుకలచెరువు గ్రామానికి చెందిన కురువ అశోక్ మరియు నంద్యాల జిల్లా డోన్ రూరల్ పరిధిలో ఉన్న రేకులకుంట గ్రామానికి చెందిన బెస్త వెంకటేష్ లతో కలిసి పథకం ప్రకారము ఈ మోటార్ సైకిళ్ళు అమ్మడానికి పెట్టుకున్నట్లు తెలుపగా వాటిని స్వాధీనం చేసుకుని పంచనామా రాసి డోన్ సబ్జైల్ కు రిమాండ్ నిమిత్తం పంపారు.. కేసు నమోదు చేసి ఈ వాహనాలు యజమానులు ఎవరు అన్న కోణంలో ఆర్టీవో కి లేఖ వ్రాసి ఆ సమాచారంతో వారి మోటార్ సైకిల్ లను కోర్టు ద్వారా ఇస్తామని తెలిపారు. క్రిష్ణగిరి మండలం ఎరుకల చెరువు గ్రామానికి చెందిన కురువ అశోకు మరియు డోన్ తాలూకా రేకులకుంట గ్రామవాసి బెస్త వెంకటేశు పరారీలో ఉన్నట్లు ఎస్పై చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. త్వరలోనే వారిని అరెస్టు చేసి రిమాండుక్కు పంపుతామని పూర్తిగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ దొంగలించబడిన మోటార్ సైకిల్ సమాచారాన్ని ఇచ్చిన వెల్దుర్తి సర్కిల్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఖాజా హుస్సేన్ కి వెల్దుర్తి సీఐ సురేష్ కుమార్ రెడ్డి చేతుల మీద నగదు రివార్డును అందజేశారు.. గత నెల 2 వ తేదీ అమ్మకతాడు టోల్గేట్ వద్ద ఓ ప్రైవేటు బస్సులో తరలిస్తున్న సుమారు నాలుగున్నర కోటి విలువ చేసే నగదు %ం%బంగారు%ం% వెండి పట్టుకున్న కేసులో కూడా స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ కాజా కీలకపాత్ర వహించారు.

# పత్తికొండ న్యాయవాద సంఘం అధ్యక్షుడిగా బి.రంగస్వామి ఎన్నిక





- ముగిసిన న్యాయవాద సంఘం ఎన్నికలు
- ఉత్కంఠ భరితంగా సాగిన పోలింగ్

**పత్తికొండ, మార్చి 25 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షుడిగా బి.రంగస్వామి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆవుల రాముడు సోమవారం ప్రకటించారు. అధ్యక్ష పదవికి బి.రంగస్వామి, ఎస్.బి. సూరజ్ నబి, వై.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్ష పదవికి జే.రవి కుమార్, జనరల్ సెక్రటరీ పదవికి హెచ్.మహేష్, కోషాదికారి పదవికి కె.రాజశేఖర్ నాయుడు, సెక్రటరీ కం లైబ్రరీయన్ పదవికి పి.వాసుదేవ నాయుడు నామినేషన్లు వేశారు. అధ్యక్ష స్థానానికి మినహా మిగిలిన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్ష స్థానానికి ఒకరు పోటీ నుంచి విరమించుకోవడంతో రంగస్వామి, శ్రీనివాసరెడ్డి ల మధ్యనే పోటీ నెలకొంది. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో న్యాయవాదుల ఓట్లు 97 ఉండగా 91 ఓట్లు పోలయ్యాయి. శ్రీనివాసరెడ్డి పై రంగస్వామి 16 ఓట్ల మెజారిటీ ఆదిక్యంతో విజయ దంకా మోగించారు. ఎన్నికల అధికారి అధ్యక్ష నియామక పత్రాన్ని నూతన అధ్యక్షుడు రంగస్వామికి అందజేశారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు వై.మధుబాబు, పి.ప్రసాద్ బాబు ,పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడు రంగస్వామికి పలువురు న్యాయవాదులు, జర్నలిస్టుల, వాల్మీకి సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిని నూతన కార్యవర్గానికి శాలువా, పూలమాలలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన న్యాయవాద సంఘం అధ్యక్షుడు రంగస్వామి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# నంద్యాలలో నూతన శకం ఆరంభమవుతుంది - కొండే పోగు చిన్న సుంకన్న.



**నంద్యాల, మార్చి 25 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం నంద్యాల పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కర్నూల్ జిల్లా ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కొండే పోగు చిన్న సుంకన్న. కొండే పోగు చిన్న సుంకన్న మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు స్థానం కచ్చితంగా టిడిపి అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి గెలుస్తుందని, అలాగే ఆమె గెలుపుతో నంద్యాల్ పార్లమెంట్లో నూతన శకం ప్రారంభమవుతుంది, అలాగే ప్రజల కోసం నిత్యం బైరెడ్డి కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం వీరేష్, రాజు శివ నాగరాజు ప్రసాద్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన మైనార్టీ నాయకులు



**ఎమ్మిగనూరు, మార్చి 25 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎమ్మిగనూరు పట్టణంలోని 12వ వార్డుకు మరియు వివిధ వార్డులకు చెందిన వైసీపీ పార్టీ మైనారిటీ యువ నాయకులు ఇంతియాజ్, నవాజ్, నిసార్, రహంతుల్లా, బడేసాబ్, బాషా, మున్నా, రియాజ్, ఇస్మాయిల్, రాఘవేంద్ర మరియు వారి అనుచరులు సుమారు 100 మంది యువకులు ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా బి.వి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు చేసిన మోసం ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని, అన్నపూర్ణంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కిందని ఎద్దేవా చేశారు. ఇటీవల టిడిపి- జనసేన ఉమ్మడి పార్టీలు ప్రకటించిన సూపర్ 6 పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సంద్భంగా వారికి ఎమ్మిగనూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బి.వి. జయానాగేశ్వర రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పత్తికొండలో ఘనంగా హోలీ సంబరాలు



**పత్తికొండ, మార్చి 25 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ పట్టణంలో హోలీ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా మండల పరిధిలోని బుగ్గ తాండ, పెండ్లిమన్ తాండ, జీవరాలమలతాండ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కుల దేవతలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలలో తేలారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగ నిలిచిందని అన్నారు. ప్రజల జీవితాల్లో ఈ హోలీ పండుగ సుఖ సంతోషాలను నింపాలని దైవాలను ప్రార్థించారు.

## వైసిపి పార్టీ వీడీ టిడిపి పార్టీలోకి చేరిక..

- రోజు రోజుకు పెరుగుతున్న టిడిపి పార్టీకి వలసలు



**రుద్రవరం, మార్చి 25 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన కొందరు వైసిపి కార్యకర్తలు వైసిపి పార్టీని వీడి టీడీపీలోకి చేరారు వీరికి మాజీమంత్రి భూమా అఖిలప్రియ మరియు భార్గవ్ రామ్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. చింతకుంట్ల శేఖర్ రెడ్డి (వాసు) ఆధ్వర్యంలో, ఆలమూరు గ్రామానికి చెందిన నీలి సంజీవకుమార్, రంగ నాయకులు, రమణయ్య, చాపల ఉసేని, చాపల మా భాష, చాపల భాష,తెలుగు బాలకృష్ణ తెలుగు,తెలుగు వెంకటేశ్వర్లు,దూదేకుల పీరయ్య,ఉప్పు గోపాల్,దూదేకుల దస్తగిరి,కొర్ర ద్రపాడు చిన్న సుబ్బరాయుడు, గోసా రమన బుద్దా శెట్టి మురళి, నీలి మురళి, నీలి చిన్న సంజీవరాయుడు, ఈడిగ బాలుగ్రమ్, సుమారు 25 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో, బాచుపల్లి నారాయణ, పోల గురుమూర్తి, చాగలమర్రి అన్సర్ భాష, అల్లడి చంద్రశేఖర్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ మొల్క గురప్ప,టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# భారత్‌లో విలీనం కావాలని కశ్మీర్ ప్రజల నుంచే డిమాండ్లు

**భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**కశ్మీర్, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

భారత్‌లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజల నుంచే స్వయంగా డిమాండ్లు వస్తున్నాయని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం అవుతారనే విశ్వాసం తనకు ఉందన్నారు. హెూలీ సందర్భంగా లద్దాఖ్‌లోని లేహ్ సైనిక స్థావరాన్ని రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. సైనికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీ దేశ రాజధాని, ముంబై ఆర్థిక రాజధాని అయితే లద్దాఖ్ మన శౌర్యానికి రాజధాని అని అభివర్ణించారు. కాశ్మీర్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాను దాదాపు ఏడాదిన్నర క్రితమే చెప్పానన్నారు. ఎందుకంటే భారత్ పై దాడి చేసి ఆక్రమించుకోవాలనుకుంటే అక్కడి ప్రజలు భారత్‌లో విలీనాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. పైగా కాశ్మీర్ ప్రజలు దీనిపై గట్టిగా డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తోందా అంటే.. ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచనలు లేవన్నారు. భారత్ ఏ దేశంపైనా దాడి చేయాలనుకోవడం లేదని స్పష్టం చేశారు. అలాగే భారత్ పై ఎవరైనా దాడి చేయాలని ప్రయత్నిస్తే వాళ్ళకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఒక్క పాకిస్తానే కాదు.. ప్రపంచంలో ఏ దేశంపైనా దాడి చేయాలనే ఉద్దేశం భారత్‌కు లేదని వివరించారు. అయితే పాక్ ఇతరుల భూభాగాన్ని ఆక్రమించినప్పటకీ పీవోకే స్వయంగా భారత్‌లో విలీనం అవుతుందని తనకు నమ్మకం ఉన్నట్లు వెల్లడించారు. భారత్ కు పొరుగువారితో మంచి సంబంధాలు ఉన్నాయి. తాము కూడా ఈ సంబంధాలను కొనసాగించాలనుకుంటున్నామన్నారు. అయితే దేశ ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి కాదు అని వివరించారు. ఎవరైనా భారతదేశ ప్రతిష్టపై దాడి చేస్తే, దానికి తగిన సమాధానం చెప్పే శక్తి తమ దేశానికి ఉందన్నారు. ఇప్పటికిప్పుడు చైనా నుంచి ఎలాంటి ముప్పు వచ్చినా భారత్ ఎదుర్కొంటుందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదిగిందని ఉద్ఘాటించారు. పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలు కొనసాగించడం మంచిదని నాడు అటల్ జీ చెప్పేవారన్నారు. అయితే పొరుగు వారు ఇలా ఆలోచించరు అని వాజ్?పేయి చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేశారు..

## ఘనంగా దొంతి అవియుక్త్ జన్మదిన వేడుకలు



**నర్సంపేట, మార్చి 25 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన సందర్భంగా తన నివాసంలో కలిసి జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు సప్పిడి సాగర్, మైదం రాకేష్, రమేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## జువెనైల్ హెూము, వృద్ధుల శరణాలయం, షెల్టర్ హెూంను సందర్శించిన న్యాయమూర్తి





**కర్నూలు, మార్చి 25 (పీపుల్స్ మోటివేషన్):-**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి. హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు సోమవారం రోజున కర్నూలు నందు గల జువెనైల్ హెూము, శిరిడీ సాయి వృద్ధుల శరణాలయం, షెల్టర్ హెూం ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలకు, మహిళలకు, అవగాహన సదస్సులను నిర్వహించడమైనది, ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి. హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. మహిళలకు, పిల్లలకు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సజ్జలను వెంటనే తొలగించండి

**అమరావతి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి తీరుపై టీడీపీ మండిపడింది. ప్రభుత్వ పదవిలో కొనసాగుతున్న ఆయన రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అతనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. సజ్జల రామకృష్ణా రెడ్డి గత ఐదేళ్లుగా వైసీపీ కార్యకర్తలా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పదవిలో కొనసాగుతున్న సజ్జల రాజకీయాలు మాట్లాడుతున్నారని అచ్చెన్న ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వం జీతం తీసుకుంటూ ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని అచ్చెన్నాయుడు ఏపీ సీఈఓ ముఖేశ్ కుమార్ మీనాకు లేఖ రాశారు ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలవుతున్నా సరే.. సజ్జల ఎన్నికల నియమావళని ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్లు పెట్టి ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారుల ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని టీడీపీ డిమాండ్ చేసింది.

## కేజ్రీవాల్ అంటే ప్రధాని మోడీకి భయం

**శివసేన ఎంపీ సంజయ్ రౌత్**

**న్యూఢిల్లీ, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి భయం.. అందుకే ఆయనను అరెస్ట్ చేయించారని శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు. అయితే, అరెస్ట్ తర్వాత కేజ్రీవాల్ మరింత ప్రమాదకరంగా మారారని ఆయన వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా వచ్చే ఆదివారం (మార్చి 31) ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఇండియా అప్ బ్లాక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఇప్పటికే తెలియజేసింది.. ఈ ర్యాలీలో ఇతర నేతలతో కలిసి నేను కూడా పాల్గొంటానని ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్ ఇప్పుడు జైలు నుంచి పని చేస్తున్నారు.. కాబట్టి ప్రజలు కూడా ఆయన మాట వింటారు.. ఢిల్లీ సీఎంకు మద్దతుగా నిలబడతారని శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో కూడా జైలుకు వెళ్లిన నాయకులు మరింత బలంగా బయటకు వచ్చారు అని పేర్కొన్నారు. రాజకీయ నాయకులను భయ పెట్టేందుకు, ప్రతిపక్షాలను నిర్మూలించేందుకు ప్రధాని మోడీ దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటున్నారని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నా కూడా బీజేపీ పట్టించుకోవడం లేదు.. కాబట్టి మార్చి 31వ తేదీన అన్ని భారత మిత్ర పక్షాల కూటమి నేతలు ఏకతాటిపైకి వచ్చి నిలబడి ర్యాలీ చేయనున్నారు అంటూ సంజయ్ రౌత్ పేర్కొన్నారు.

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**వేములవాడ, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం సందర్భంగా భారీగా భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారికి కోడె మొక్కలు చెల్లిస్తున్న భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతుండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవాళ హెూలీ పండుగ సెలవు దినం కావడంతో.. భక్తుల రద్దీ పెరిగిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆదివారం) రాజన్న ఆలయానకిఇ భక్తులు అధిక సంఖ్యంలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతం అంతా కోలాహలంగా మరింది. ఆలయ పరిసరాలన్నీ భక్తుల శివనామస్మరణతో మారు మ్రోగాయి. రాజన్న భక్తులు ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు తర మొక్కులు చెల్లింఉకున్నారు. ప్రతి రోజు వేములవాడ ఆలయానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే భక్తులు వేల సంఖ్యలో రాస్తుండటంతో ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎటువంట అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఇవాళ హెూలీ పండుగ సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని ఆలయ అధికారులు చెబుతున్నారు.

## 19 కోట్ల విలువైన కొకైన్ పట్టివేత

**ముంబై ఎయిర్‌పోర్టులో మహిళ అరెస్టు**

**ముంబై, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ముంబై ఎయిర్ పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. 1979 గ్రాముల కొకైన్ ను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సియెర్రా లియోన్ కు చెందిన ఓ మహిళా ఎయిర్ పోర్టులో కొకైన్ తీసుకొస్తూ దొరికిపోయింది. ఈ కొకైన్ విలువ రూ. 19 కోట్ల 79 లక్షలు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. కెన్యాలోని నైరోబీ నుంచి సదరు మహిళ ముంబై వచ్చారు. ఆమె వద్ద డ్రగ్స్ ఉన్నాయని అధికారులకు ముందే సమాచారం అందింది. ఈ క్రమంలోనే విమానాశ్రయంలో తనిఖీలు నిర్వహించారు. ఆమెను కస్టడీలోకి తీసుకున్నారు. ఆ మహిళ వద్ద ఉన్న షూ, షాంపూ, మాయిశ్చరైజర్ బాటిల్స్ అడుగును వైట్ పౌడర్ ఉందని అధికారులు గుర్తించారు. ఎయిర్ పోర్టులో అధికారుల తనిఖీల్లో గుర్తించిన పౌడర్ ను పరీక్షించారు. అది కొకైన్ అని తేలింది. దీంతో నైరోబీ నుంచి వచ్చిన మహిళను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమె జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. డ్రగ్స్ అక్రమ రవాణాపై విచారణ చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.

## ఉగ్రసంస్థ ఐసిస్‌తో ఐఐటీ గువహటీ విద్యార్థులకు లింకులు

**ఒకరి అరెస్ట్, పరారీలో మరొకరు**

**గువహటి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ఐఐటీ గౌహతిలో నాలుగో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి సోషల్ మీడియాలో అంతర్జాతీయ ఉగ్ర సంస్థ ఐసిస్ సంబంధాలున్నాయన్న ఆరోపణలపై అరెస్ట్ అయినట్లు పోలీసులు ఆదివారం (మార్చి 24) మీడియాకు తెలిపారు. బీటెక్ బయోసైన్స్ నాలుగో ఏడాది చదువుతున్న తౌసీఫ్ అలీ ఫరూఖీ అనే విద్యార్థిపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం ఉపా కింద కేసు నమోదు చేశారు. ఫరూఖీ ఢిల్లీకి చెందిన వాడని పోలీసులు తెలిపారు. విచారణ జరిపిన అనంతరం ఐసిస్‌తో సంబంధాలున్నట్లు పక్కా ఆధారాలు లభ్యమవడంతో శనివారం సాయంత్రం అస్సాంలోని కమ్రూప్ జిల్లాలో అరెస్ట్ చేసినట్లు అస్సాం పోలీస్ టాస్క్‌ఫోర్స్ ఐజీ పార్థసారథి మహంతా మీడియాకు తెలిపారు. 'ఐఎస్ఐఎస్‌తో అతడికి ఉన్న సంబంధాలకు సంబంధించి విశ్వసనీయమైన ఆధారాలు లభించాయి. విద్యార్థి ఫరూఖీని ఆదివారం అరెస్టు చేశాం. కోర్టులో హాజరుపరిచాం. కోర్టు అతడికి 10 రోజులపాటు పోలీసు కస్టడీ విధించింది. ఐఐటి-గౌహతి క్యాంపస్‌లోని అతని హాస్టల్ గదిలో కూడా మేము సోదాలు చేసాం. అతని హాస్టల్ గదిలో ఐసిస్ జెండాను పోలిన నల్ల జెండా, మరికొన్ని ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు' అస్సాం పోలీసుల స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) ఇన్‌స్పెక్టర్ జనరల్ పార్థసారథి మహంత తెలిపారు. నిందితుడు ఫరూఖీ సోషల్ మీడియాలో ఐసిస్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రతిజ్ఞ చేయడం, ఉగ్రవాద బృందంలో చేరాలని తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ ఈమెయిల్ పంపడం వంటి వివరాలు అతడి ఈ మెయిల్‌లో లభ్యమయ్యాయి. దీంతో ఐఐటికి 20 కిలోమీటర్ల దూరంలోని హాజో సమీపంలో కొంతమంది స్థానికులు అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మూడు రోజుల క్రితం బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఐసిస్ భారత్ చీఫ్ హారిస్ ఫరూఖీ అలియాస్ హరీష్ అజ్మల్ ఫరూఖీ, అతని సహచరుడు అనురాగ్ సింగ్ అలియాస్ రెహాన్‌లను పశ్చిమ అస్సాంలోని ధుబ్రీ జిల్లాలో అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఐజీ. ఇది జరిగిన నాలుగు రోజుల తర్వాత యువకులను అదుపులోకి తీసుకున్నారు. హరీష్ అజ్మల్ ఫరూఖీ, రెహాన్‌లు భారత్ అంతటా ఐఈడీ పేలుళ్లకు ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ.. ఐఐటి-గువాహటికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఐఎస్ఐఎస్‌తో సంబంధాలు కలిగి ఉన్నారని, గ్రూప్‌లో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వారిలో ఒకరు ప్రస్తుతానికి గుర్తించబడలేదు. పోలీస్ కస్టడీలో ఉన్న విద్యార్థి ఫరూఖీని విచారించిన తర్వాత పూర్తి వివరాలు బయటికి వస్తాయి. తప్పించుకున్న మరో విద్యార్థిని కూడా త్వరలోనే పట్టుకుంటాం. ఉగ్రవాదం వైపు ప్రేరేపితులైన ఈ విద్యార్థుల గురించి కేంద్ర సంస్థలకు సమాచారం అందించామని సీఎం హిమంత బిస్వా శర్మ చెప్పారు.

## కెనడాను వణికిస్తోన్న భారీ మంచు తుఫాన్.!

**రోడ్లపై దట్టంగా పేరుకుపోతోన్న మంచు**

**టొరొంటో, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

మంచు తుఫాన్‌తో కెనడా విలవిల్లాడుతోంది. ముసురు పట్టినట్టుగా నాన్‌స్టాప్‌గా మంచు వర్షం కురుస్తోంది. కెనడా మొత్తం మంచుతో నిండిపోయింది. ఇళ్లు, భవనాలు, రోడ్లు%ాా% ఇలా ఏది చూసినా%ాా% ఎటుచూసినా కనుచూపు మేర మంచే కనిపిస్తోంది. భారీ మంచు తుఫాన్ కారణంగా రోడ్లపై దట్టంగా మంచు పేరుకుపోతోంది. రోడ్లపై మంచును ఎప్పటికప్పుడు తొలగిస్తున్నా క్షణాల్లోనే మళ్లీ మంచు కమ్మేస్తోంది. కుండపోత వాన కురిసినట్టుగా దంచికొడుతోంది మంచువర్షం. భారీ మంచు వర్షంలోనూ యథాతథంగా కొనసాగుతున్నాయ్ కార్యకలాపాలు. మంచు గుప్పిట్లోనే ఆఫీసులకు వెళ్తున్నారు కెనడా ప్రజలు. మంచు గడ్డలపై రయ్‌మని దూసుకుపోతున్నాయ్ కార్లు. ఒక్క టొరొంటో నగరంలోనే 20 సెంటీమీటర్లకు పైగా మంచు వర్షం కురిసింది. ప్రస్తుతం కెనడాలోని పలు నగరాల్లో మైనస్ 8 డిగ్రీస్ టెంపరేచర్స్ నమోదవుతున్నాయ్. దాంతో, గడ్డకట్టే చలితో గజగజ వణికిపోతున్నారు కెనడా ప్రజలు. ఒకవైపు మంచు తుఫాన్‌ను కెనడాను అతలాకుతలం చేస్తుంటే%ాా% మరోవైపు అక్కడి దృశ్యాలు మైమరిపిస్తున్నాయ్. శ్వేతవర్ణంతో అద్భుత లోకాన్ని తలపిస్తోంది. నేల మొత్తం తెల్లని పాన్పులా మారిపోతే%ాా% ఇళ్లన్నీ మంచుపర్వతాలను తలపిస్తున్నాయ్. కెనడాలో ఎటుచూసినా తెల్లతెల్లగా మెరిసిపోతూ ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం | మార్చి | 27 | 2024



## దీపావళి రోజున ఇంట్లో ఈ 5 మొక్కలను నాటండి..



హిందూ మతంలో దీపావళి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున లక్ష్మీదేవితో పాటు గణేశుడిని పూజించే సంప్రదాయం ఉంది. లక్ష్మీ దేవికి స్వాగతం చెబుతూ దీపావళి పండగను జరుపుకోవడానికి ఇప్పటికే ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అటువంటి పరిస్థితిలో వాస్తు శాస్త్రంలో కొన్ని నియమాలు పేర్కొన్నారు. వీటిని పాటించడం ద్వారా లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందవచ్చు. వాస్తు శాస్త్రం ప్రకారం దీపావళికి ముందు లేదా దీపావళి రోజున కొన్ని ప్రత్యేక మొక్కలను ఇంట్లో నాటవచ్చు. వీటిని ఇంట్లో పెట్టుకుంటే మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దీనితో పాటు సిరి సంపదలు, సానుకూల శక్తి పెరుగుదల ఉంటుంది. దీపావళి రోజున శుభప్రదంగా ఉండాలంటే ఏయే మొక్కలు నాటాలో తెలుసుకుందాం..లక్కీ ప్లాంట్: దీపావళి సందర్భంగా ఇంట్లో లక్కీ ప్లాంట్ ను పెంచుకోవచ్చు. ఇంట్లో ఈ మొక్కను నాటడం వల్ల అదృష్టం వస్తుంది. అంతేకాదు ప్రతి రంగంలో విజయం సొంతం అవుతుంది. చేపట్టిన పనుల్లో ఆటంకాలు ఏర్పడితే తిరిగి ప్రారంభమవుతాయి. ఈ మొక్కను ఆగ్నేయ దిశలో ఉంచడం శుభప్రదంగా పరిగణించబడుతుంది.తులసి మొక్క: కార్తీక మాసంలో తులసి మొక్క అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. దీపావళి రోజున దీనిని నాటితే చాలా రెట్లు ఎక్కువ ఫలాలు వస్తాయి. ఇంట్లో పెట్టుకోవడం వలన పాజిటివ్ ఎనర్జీ వేగంగా పెరుగుతుంది. దీనితో పాటు లక్ష్మీదేవి అనుగ్రహంతో ప్రతి రంగంలో విజయాలు, సంపదలు పెరుగుతాయి.శంఖం పువ్వు: దీపావళి సందర్భంగా ఇంట్లో అపరాజిత లేదా శంఖం పువ్వు మొక్కను నాటవచ్చు. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ మొక్కను ఇంట్లో నాటడం ద్వారా లక్ష్మీదేవి చాలా సంతోషంగా ఉంటుంది. సిరి సంపదలు కలుగుతాయి. వాస్తు శాస్త్రం ప్రకారం తూర్పు, ఉత్తరం, ఈశాన్య దిశలో అపరాజిత మొక్కను నాటడం శుభప్రదం. అంతేకాదు ప్రధాన ద్వారానికి కుడి వైపున ఉంచడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.జాడే మొక్క: వాస్తు శాస్త్రం ప్రకారం దీపావళి రోజున సంపద, శ్రేయస్సు , ఆనందాన్ని ఇచ్చే ఈ మొక్కను నాటడం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇంట్లోనే కాకుండా ఆఫీసులో కూడా జాడే మొక్కను పెంచుకోవడం శుభప్రదం. దీనివల్ల వ్యాపారంలో వృద్ధితోపాటు ఆర్థిక లాభం కూడా ఉంటుంది. మీరు దీన్ని మీ ఇంటిలోని తూర్పు దిశలో ఏర్పాటు చేసుకోవాలి.

## వివాహం జాప్యం ఈ గ్రహణ ప్రభావం కావొచ్చు..

వేద జ్యోతిషశాస్త్రంలో నవ గ్రహాల్లో రాహువు ఒకటి. ఈ రాహు గ్రహం వివాహంతో సహా జీవితంలోని వివిధ అంశాలపై ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా ప్రతి వ్యక్తి జీవితంలో పెళ్లి అనేది ఒక ముఖ్యమైన మలుపు.. ఈ వైవాహిక జీవితం శుభా అశుభాలను రాహువు నిర్ణయిస్తుంది. రాహువు ప్రభావంతో వైవాహిక జీవితానికి అశుభకరమైనదిగా పరిగణించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రంలో రాహు ప్రయాణం గురించి అవగాహన కోసం నిపుణులైన జ్యోతిష్కుడి సలహాలను తీసుకోవాలి.రాహువు ప్రభావాన్ని అర్థం చేసుకోవడం: వేద జ్యోతిషశాస్త్రంలో నవగ్రహాలు అని పిలువబడే తొమ్మిది గ్రహాల్లో రాహువు ఒకటి. తరచుగా కోరికలు, భౌతికవాదం, జీవితంలోని అసాధారణ అంశాలతో ముడిపడి ఉంటుంది. వివాహం విషయంలో జాతకంలో రాహువు స్థానం మీ సంబంధాన్ని, వివాహ అవకాశాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది.అశుభ రాశులు: వివాహం ఆలస్యం: రాహువు చేసే అశుభ కార్యాల్లో ప్రధానమైంది వివాహం ఆలస్యం. రాహువు వివాహానికి సంబంధించిన ఏడవ ఇంటిని ప్రభావితం చేస్తే.. ఆ వ్యక్తులు భాగస్వామిని కనుగొనడంలో అడ్డంకులు, జాప్యాన్ని ఎదుర్కొంటారు.సాంప్రదాయేతర వివాహాలు: రాహువు ప్రభావం కులాంతర లేదా అంతరం మత సంబంధాల వంటి సాంప్రదాయేతర, అన్యదేశ వివాహాలకు దారి తీస్తుంది. కొన్ని సంస్కృతులలో రాహువు అశుభకరమైనదిగా పరిగణిస్తారు.వైవాహిక అసమ్మతి: ఎవరి జాతకంలో రాహువు కొన్ని స్థానాల్లో ఉండటం వల్ల వైవాహిక వైరుధ్యాలు, విభేదాలు, అస్థిరత, సంబంధంలో అపనమ్మకం ఏర్పడవచ్చు.అవిశ్వాసం: కొన్ని సందర్భాల్లో రాహువు శక్తి.. వ్యక్తుల వివాహ బంధంలో అవిశ్వాసం లేదా రహస్య ప్రవర్తనకు గురి చేస్తుంది. భార్యాభర్తల సంబంధాన్ని దెబ్బతీస్తుంది. వివాహంలో అశుభ రాహువు కారణాలు: వివాహంపై రాహువు అశుభ ప్రభావానికి అనేక అంశాలు దోహదం చేస్తాయి. కుజుడు లేదా శని వంటి గ్రహాలతో కలయిక, నిర్దిష్ట గృహాలలో రాహు ప్రయాణం, గత చర్యల నుండి కర్మ ప్రభావాలు, రాహువుతో కూడిన కాల సర్ప దోషం లేదా గ్రహణ దోషం వంటి దోషాలు. శుభప్రదం కోసం చేయాల్సిన పరిహారాలు.. ఎవరి వివాహంలోనైనా రాహువు పాత్ర గురించి లోతైన అవగాహన పొందడానికి.. నిపుణులైన జ్యోతిష్కుడిని సంప్రదించడం మంచిది. రాహువు ఏర్పరచే సవాళ్లను పరిష్కరించడానికి సరైన దిశ నిర్దేశం, పరిష్కారాలను అందించగలరు.




## ఇండియా బుక్ రికార్డుల్లో చోటు..?

సాదరణంగా ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఎంతో ముఖ్యమైనది. ఎందుకంటే బాల్యంలో స్నేహితులతో ఆడుకోవడం.. అమ్మానాన్నల దగ్గర గారాబంగా ఉండడం చేస్తూ ఉంటారు చిన్న పిల్లలు. ఇక మనం కూడా బాల్యంలో ఇదే చేసి ఉంటాం. అందుకే బాల్యం అనేది ఎన్నో మధురానుభూతుల సమ్మేళనంగా కూడా మిగిలిపోతూ ఉంటుంది. మన బాల్యంలో చేసిన చిన్న చిన్న తుంటరి పనులు.. స్నేహితులతో చేసిన అల్లరి అని ఇక జీవితాంతం గుర్తుండిపోతూ ఉంటాయి అని చెప్పాలి.అందుకే ప్రతి ఒక్క మనిషికి కూడా బాల్యం అనేది ఎంతో ముఖ్యం. అయితే మీరు మీ బాల్యంలో ఏం చేశారు అంటే స్నేహితులతో ఆడుకోవడం అమ్మ నాన్నలకు చిరాకు వచ్చేలా అల్లరి చేయడం.. ఇలా చాలానే చేసాం అని చెప్తూ ఉంటారు. కానీ నేటి రోజుల్లో పిల్లలను రేపు పెద్దయ్యాక ఏం చేశారు అని అడిగితే మాత్రం.. ఆ రికార్డు బద్దలు కొట్టాం.. ఈ రికార్డు బద్దలు కొట్టాం అని చెబుతూ ఉంటారు. ఎందుకంటే నేటి రోజుల్లో పిల్లలు కాదు. చిచ్చర పిడుగుల్లా ఉన్నారు. అప్పుడప్పుడే బుడిబుడి అడుగులు వేస్తున్న వయసులో కూడా ఏకంగా రికార్డులు కొల్లగొడుతూ ఉండడం గమనార్హం. మొన్నటికి మొన్న ఒక ఆరు నెలల చిన్నారి ఇలా ఒక రికార్డు బద్దలు కొట్టగా ఇప్పుడు రెండేళ్ల చిన్నారి



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నా పేరు నమోదు చేసుకుంది. హైదరాబాద్ మోతీ నగర్ పార్థ సారథి నగర్ కు చెందిన సినీ కాస్ట్యూమ్ డిజైనర్ శ్రీను, లక్ష్మి నాగ సంతోషి దంపతుల కుమార్తె ధన్విత శ్రీ సాయి. చిన్నారి వయసు రెండేళ్లు. ప్రస్తుతం నర్సరీ చదువుతుంది. అయితే దేశంలోని రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లను ఇట్టే చెబుతుంది. అంతేకాదు 40 శ్లోకాలను కూడా గుక్క తిప్పుకోకుండా అనర్గళంగా చెప్పేస్తుంది. దీంతో ఈ రెండేళ్ల చిన్నారి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకుంది.

## జుట్టు రాలడాన్ని తక్షణమే ఆపేసి సూపర్..?

జుట్టు రాలడాన్ని నిరోధించడానికి కొబ్బరి పాల రెమిడీ చాలా అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరి పాలతో హెయిర్ మసాజ్ ఇంకా షాంపూ తర్వాత కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడం ఈజీగా ఆగిపోతుంది.మనం కొబ్బరి పాలను సాధారణంగా ఆహారంలో ఉపయోగిస్తాం. ఈ కొబ్బరి పాలు సహజమైన మాయిశ్చరైజర్. బలహీనమైన జుట్టుకు అవసరమైన పోషణను అందించడానికి కొబ్బరి పాలను ఉపయోగిస్తే చాలా మంచిది.పొడిబారడం, చివర్లు చీలిపోవడం, చుండ్రు సమస్య నుంచి బయటపడేందుకు కూడా కొబ్బరి పాలు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇక మన జుట్టుకు కొబ్బరి పాలను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం.మీ జుట్టు కనుక వేగంగా రాలిపోతుంటే, కొబ్బరి పాలలో కొంచెం కర్పూరాన్ని కలిపి దాన్ని పేస్ట్ లా చేయండి. ఈ కొబ్బరి పాలు, కర్పూరం పేస్ట్ ను హెయిర్ ఆయిల్ లాగా తలకు బాగా పట్టించండి. దాన్ని జుట్టు మూలాలకు అప్లై చేసిన తర్వాత, కాసేపు మసాజ్ చేయండి. 1 నుండి 2 గంటల తర్వాత తేలికపాటి ఇంకా నాణ్యమైన షాంపూతో తలస్నానం చేయండి. మీ జుట్టు బాగా పొడిగా ఉంటే, షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కండీషనర్‌కు బదులుగా కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయండి. ఆ జుట్టు పొడిగా మారినప్పుడు జుట్టు రాలే సమస్య వస్తుంది. మీరు షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కొబ్బరి పాలను అప్లై చేయడం వల్ల జుట్టు పొడిబారకుండా %శ్రీ% మెరుపు పుంజుకుంటుంది.ఈ కొబ్బరి పాలను మీ జుట్టుకు కనీసం వారానికి రెండు సార్లు రాయండి. కొబ్బరి పాలను జుట్టుకు పట్టించి తేలికగా కాసేపు మసాజ్ చేయండి. కొబ్బరి పాలను మీ జుట్టుకు పట్టించి 1 గంట సేపు అలాగే ఉంచండి. ఆ తరువాత షాంపూ చేయటం మంచిది.ఇక నెరిసిన జుట్టు సమస్యకు కూడా కొబ్బరి పాలు అప్లై చేయటం వల్ల చాలా మేలు జరుగుతుంది. కొబ్బరి పాలను కొబ్బరి నూనెతో కలిపి జుట్టుకు బాగా పట్టించాలి. ఉదయం పూట తలస్నానం చేసే ముందు కొబ్బరి నూనె, కొబ్బరి పాలు మిక్స్ చేసి మీ జుట్టుకు అప్లై చేసి కాసేపు అలాగే ఉంచి ఆ తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల జుట్టు నెరవడం ఈజీగా ఆగిపోతుంది.



## మంగు మచ్చలను పోగొట్టడానికి జాజికాయ..!

సాధారణంగా మొటిమలతో వచ్చిన మచ్చలు అయితే వారం పది రోజుల్లోగా క్రమంగా తగ్గుముఖం పడతాయి. కానీ మంగు మచ్చలుగా మాత్రం ఎటువంటి క్రీములు వాడినా,ఎంతటి చికిత్స చేసుకున్న అవి అసలు వదలవు.అంతేకాక అవి ఒకచోట మొదలయ్యి మొత్తం ముఖమంతా వ్యాపించి,మొఖాన్ని అందవిహీనంగా తయారు చేస్తాయి.అటువంటి వారి కోసం జాజికాయతో చేసే చిట్కా చాలా బాగా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.అటువంటి జాజికాయతో ఎలా ఉపయోగించాలో,మంగు మచ్చలను ఎలా తరిమి కొట్టాలో మనము తెలుసుకుందాం పదండి.. సాధారణంగా మంగు మచ్చలు ముఖంపై సూర్యరశ్మి పడడంతో,అలర్జీ వచ్చి మంగు మచ్చలు వస్తాయి మరియు హార్మోనల్ ఇన్ బాలన్స్ వల్ల కూడా ఇవి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున ముందు నుంచే సున్నితమైన చర్మం కలవారు సూర్యరశ్మిలోకి అంటే ఎండలోకి వెళ్లేటప్పుడు సన్ స్క్రీన్ రాసుకోవడం,స్కార్ఫ్ కట్టుకోవడం లేదా గొడుగు క్యారీ చేయడం వంటివి చేయడం ఉత్తమం.మరియు హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్ తో మంగు మచ్చలు వచ్చేటట్టు అయితే హార్మోనల్ ని సెట్ చేసుకోవడం కూడా మన బాధ్యతే. ఈ చిట్కా కోసం ముందుగా మంగు మచ్చలను పోగొట్టుకోవాలంటే ముఖంపై ఎటువంటి బ్యాక్టీరియా లేకుండా రోజుకు రెండు నుంచి మూడుసార్లు మొహం బాగా కడుక్కోవాలి.ఆ తరువాత ఒక జాజికాయ తీసుకొని,అరుగురాయిపై తేనె వేసి జాజికాయను అరగదీయాలి.ఇలా అరగదీస్తున్నప్పుడే దానికి తోడుగా ఒక్కొక్క చుక్క రోజ్ వాటర్ వేస్తూ అరగదీసి,మంగు మచ్చలపై రాయాలి. ఇలా దానిని అరగంటసేపు ఆరనిచ్చిన తర్వాత గోరు వెచ్చని నీటితో మెల్లగా రుద్దుతూ శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.మరియు ఆయిల్ ఫ్రీగా ఉన్న మాయిశ్చరైజర్ కానీ,సన్ స్క్రీన్ కానీ రాయడం చాలా ఉత్తమం.ఇలా మీరు కూడా ఇటువంటి సమస్యతో బాధపడుతూ ఉంటే వెంటనే జాజికాయను తెచ్చి ఇలా చేసి చూడండి.మరియు వీటితో పాటు చర్మం డిహైడెడ్ గురికాకుండా తగినంత నీరు తీసుకోవడం,నీటి శాతం అధికంగా ఉన్న ఫ్రూట్స్ మరియు కూరగాయలు తినడం కూడా చాలా ముఖ్యం.



## పెదవులపై నలుపుదన్నాన్ని కొనితెచ్చే అలవాట్లు ఇవే..!

సాధారణంగా కొంతమందికి పెదవులు పుట్టుకతోనే నలుపుగా ఉంటాయి.కానీ కొంతమందికి మాత్రం ఉన్నప్పుడు భలే లేతగా,గులాబీ రంగులో ఉంటాయి. కానీ క్రమంగా వారు పెదవులను వారి అలవాట్లతోనే నలుపుకి మార్చుకుంటూ ఉంటారు.తరువాత ఆ నలుగుతనం పోగొట్టుకోలేక ఎన్నో రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడిన ఫలితం లేక తెగ ఇబ్బంది పడుతూ ఉంటారు.అసలు లేత గులాబీ రంగులో ఉన్న పెదాలను నలుపు రంగులోకి మార్చే అలవాట్లు ఏంటో మనము తెలుసుకుందామా..అధిక మెలనిన్ ఉత్పత్తి..సాధారణంగా మన శరీర రంగు మెల్లనిన్ ఉత్పత్తిపైనే ఆధారపడి ఉంటుంది.అలాంటి మెలనిన్ ఉత్పత్తిని పెంచే ఆహారపు అలవాట్లు కూడా పెదవులు నల్లగా అవ్వడానికి కారణమని చర్మ నిపుణులు చెబుతున్నారు.కావున విటమిన్ సి అధికంగా కల ఆహారాలు తినడంతో పెదవులను ఎర్రగా మార్చుకోవచ్చు. అధిక టీ,కాఫీలను త్రాగటం.. రోజూ అధికంగా టీలు,కాఫీలు తాగే వారి పెదవులు కూడా చాలా నల్లగా మారుతాయి.ఇందులో ఉన్న అధిక కెఫెన్ పెదవులను నల్లగా మార్చేందుకు దోహదపడతాయి. కావున వీలైనంతవరకు కాఫీ,టీలకు దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలి. ధూమపానం.. ధూమపానం, మద్యపానం వంటి చెడు అలవాట్లు గల వారికి కూడా పెదవులు నల్లగా మారుతూ ఉంటాయి.అందులోబీడీ, సిగరెట్లు ఉన్న పొగాకు వల్ల నల్లగా వీలైనంత త్వరగా వీటి నుంచి బయటపడడం చాలా ఉత్తమం. అందంగా ఉండాలని అదే పనిగా రకరకాల కెమికల్ ప్రొడక్ట్స్ వాడుతూ పదే పదే వాటిని తాకుతూ ఉండటం వల్ల,వారి పెదవులు మరింత అందంగా మారకపోగా, పెదవులు నల్లగా మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున అధిక కేరింగ్ కూడా చాలా సమస్యలను తెచ్చిపెడుతుంది.లోపల ఉన్న వ్యాధులు.. మన శరీరంలో ఉన్న కొన్ని రకాల వ్యాధులను పెదవులు రిఫ్లెక్ట్ చేస్తాయని చర్మ నిపుణులు చెబుతున్నారు. శరీరంలో అడ్రినల్ గ్రంధి సమస్యలు,మెలస్మ సమస్యలు,విటమిన్ లోపాల వల్ల కూడా పెదవులు నల్లగా కనిపిస్తూ ఉంటాయి.వీటిని సరి చేసుకోవడం వల్ల పెదవులు తిరిగి వాటి రూపాన్ని మరియు రంగును పొందుతాయి.కావున సమస్యలు ఏమైనా ఉన్నాయేమో అని చెక్ చేయించుకోవడం చాలా ఉత్తమం.మీరు కూడా ఈ సమస్యతో బాధపడుతూ ఉంటే పైన చెప్పిన జాగ్రత్తలు తప్పక పాటించండి.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రోగనిరోధకశక్తిని పెంచే బూస్టర్.!

చలికాలంలో మొదలయిందంటే చాలు ఎన్నో రకాల రోగాలు గడప దగ్గర కాచుకొని ఉంటాయానడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.మరీ ముఖ్యంగా బ్యాక్టీరియల్ మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్ లు ఎక్కువగా ఉంటాయి.వాటి నుండి మన శరీరాన్ని పోలీసుల్లా రక్షించే రోగనిరోధక శక్తి వ్యవస్థ బలంగా ఉండటం చాలా ముఖ్యం.అటువంటి రోగనిరోధక శక్తికి బూస్టర్ లాగా పని చేసే కొన్ని రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన హల్వా చాలా బాగా ఉపయోగపడుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు.అంతే కాక చలికాలంలో జీర్ణ శక్తి కూడా మందంగిస్తుంది.ఈ హాల్వా తినడంతో జీర్ణ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది.అటువంటి హల్వాకు కావాల్సిన పదార్థాలేంటో,అది ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం పదండీ.. ఈ హల్వాకు కావాల్సిన పదార్థాలు చాలా తక్కువ.కానీ ఫలితం మాత్రం చాలా గొప్పగా ఉంటుంది.వీటిలో ముఖ్యంగా అల్లం 100గ్రామ్స్,బెల్లం అరకేజి,ఇలాచి 5 తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందం పాటి బాండీ తీసుకుని,స్టవ్ మీద పెట్టి బెల్లం, గ్లాస్ నీళ్ళు వేసి బాగా పాకం వచ్చేలా చేసుకోవాలి.కొంచెం తీగ పాకం వస్తున్నప్పుడే 100 గ్రామ్స్ అల్లంని తురిమి,అందులో వేసి బాగా ఉడికించాలి.ఇది బాగా దగ్గర పడుతూన్నపుడే ఇలాచి పొడర్ని వేసి పక్కన పెట్టుకోవాలి.ఇది బాగా చల్లారిన తర్వాత ఒక గాజు గ్లాసులు నిల్వ ఉంచుకుంటే ఎన్ని రోజులైనా నిల్వ ఉంటుంది. ఈ హల్వా ముక్కలను రోజు ఉదయాన్నే తీసుకోవాలి. వీటిని తీసుకునేటప్పుడు కొంచెం తులసి నీళ్ల వేసి తీసుకోవడం చాలా ఉత్తమం.దీనివల్ల కూడా రోగనిరోధక శక్తి బలపడుతుంది.బెల్లం మధుమేహానికి గురిచేస్తుంది అనుకునేవారు బెల్లం ప్లేస్ లో పటిక బెల్లం కానీ,తాటి బెల్లం వాడడం ఉత్తమం.

చలికాలంలో ఎక్కువగా పిల్లలే అధిక రోగాలకు గురవుతుంటారు.వారికి కూడా ఈ హల్వా ముక్కలను రోజుకు ఒకటి ఇవ్వడం చాలా ముఖ్యం.ఇది ఘాటుతో తినలేక పోతూ ఉంటే వాటిపై తేనె వేసి ఇవ్వడంతో వారు ఇష్టంగా తింటారు.అంతేకాక రోగనిరోధకశక్తిని మరింత బలపరుచుకోవాలి అంటే విటమిన్ సి అధికంగా ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ఉత్తమం.



# జున్నుతో లెక్కలేనన్ని ప్రయోజనాలు?

మనకు పాల నుంచి తయారయ్యే రుచికరమైన పదార్థాల్లో జున్ను కూడా ఒకటి. జున్ను రుచి గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దీనిని అందరూ చాలా ఇష్టంగా తింటారు.ఆవు లేదా గేదె దూడలను జన్మించినప్పుడు వచ్చే పాలతో ఈ జున్నును తయారు చేస్తారు. బెల్లం లేదా పంచదార, యాలకుల పొడి ఇంకా మిరియాల పొడి వేసి ఈ జున్నును తయారు చేస్తూ ఉంటారు. జున్నును తీసుకోవడం వల్ల మనం రుచితో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. జున్నులో కూడా దాదాపు పాలల్లో ఉండే పోషకాలు అన్ని ఉంటాయి. జున్నును తీసుకోవడం వల్ల మన శరీరానికి కావల్సినంత క్యాల్షియం ఇంకా విటమిన్ డి లభిస్తుంది. అందువల్ల ఎముకలు, దంతాలు ధృడంగా, ఆరోగ్యంగా మారతాయి. ఇంకా కీళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి. జున్నును తీసుకోవడం వల్ల జీర్ణశక్తి బాగా మెరుగుపడుతుంది. అలాగే మలబద్దకం సమస్య కూడా ఈజీగా తగ్గుతుంది.జున్నులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. జున్నును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. మన శరీరం బలంగా తయారవుతుంది. ఇంకా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.అలాగే ఇన్ఫెక్షన్స్ మన దరి చేరకుండా ఉంటాయి. మన శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో జున్ను బాగా సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల మనం రోజంతా చాలా ఉత్సాహంగా పని చేసుకోవచ్చు. అలాగే నీరసం, బలహీనత వంటివి మన దరి చేరకుండా ఉంటాయి. జున్నును తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది. అలాగే వృద్దాప్య ఛాయలు మన దరి చేరకుండా ఉంటాయి.ఇంకా మన చర్మం పొడిబారకుండా అందంగా ఉంటుంది. ఈ విధంగా జున్ను మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో షాపుల్లో కూడా జున్ను పొడి లభిస్తుంది.



కల్తీ చేసిన జున్ను పొడిని మార్కెట్ లో అమ్ముతున్నారు. అయితే ఇలా కల్తీ జున్ను పొడితో జున్ను తయారు చేసి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలగకపోగా మనం అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నడవడం కంటే పరిగెత్తటం మంచిదా?



నేటి కాలంలో చాలా మంది బరువుసమస్యతో బాధపడుతున్నా రు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అధిక కొలెస్ట్రాల్ తో ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక మెడిసిన్స్, ఆయుర్వేద మందులు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ ఇవి సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి. దీంతో అవసరమైన మెడిసిన్స్ కొన్ని తీసుకుంటూ పర్సనల్ గా కొన్ని రకాల వ్యాయామం చేయడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు అని కొందరు పరిశోధకులు తేల్చారు. ప్రతిరోజు ఇలా చేయడం వల్ల త్వరగా బరువు తగ్గుతారని అమెరికాకు చెందిన పరిశోధన సంస్థ నిర్వహించిన అధ్యయనం వెల్లడిస్తోంది.మహిళల్లో బరువు అధికంగా పెరగడం వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అమెరికా పరిశోధన సంస్థ తెలిపిన ప్రకారం బరువు అధికంగా ఉన్న వారిలో గర్భాశయం, రొమ్ము, పేగు క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే గుండె సమస్యలు కూడా త్వరగా సంక్రమించే ప్రమాదం ఉంది. ఇటువంటి ప్రమాదాల నుంచి తప్పించుకునేందుకు మెడిసిన్స్ మాత్రమే కాకుండా ప్రతిరోజూ ఇలాంటి వ్యాయామం చేయాలని అంటున్నారు.సాధారణంగా బరువు తగ్గడానికి ప్రతి ఒక్కరూ వాకింగ్ చేస్తున్నారు. అయితే వాకింగ్ చేయడం వల్ల శారీరక శ్రమ తక్కువగానే ఉంటుంది. దీంతో అధిక కేలరీలు కరుగవు. ఇదే సమయంలో నడవడం కంటే పరుగెత్తడం వల్ల ఎక్కువ కేలరీలు తగ్గించేంచుకునే అవకాశం ఉంటుంది. నడవడం కంటే పరుగెత్తిన వారిలో గుండె, ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలోని కాల్షియం స్థాయిలు తగ్గి ఎముకలు గట్టిపడతాయి. ఎముకల జాయింట్లను కూడా సంరక్షిస్తుంది. నడిచే వారిలో కంటే పరుగెత్తిన వారిలో చర్మ సమస్యలు కూడా దరిచేరవు. వీరిలో పోషకాలు సమద్ధిగా సరఫరా అవుతాయి. వ్యర్థాలు త్వరగా బయటకు పోతాయి. రన్నింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు కదులుతాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చాలా మందిలో ఆస్టియోపోరోసిస్ ముప్పు కనిపిస్తుంది. కానీ పరుగెత్తిన వారిలో ఈ సమస్య పరిష్కారం అవుతుంది. అందువల్ల నడవడం కంటే పరుగెత్తిన వారిలో దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉండవని అమెరికా పరిశోధకులు తేల్చారు.

# కొవ్వును కరిగించే ద్రాక్ష రసం..

పొట్ట చుట్టూ కొవ్వు భారీగా పేరుకుపోయిందా..? మీ శరీర ఆకృతిని మీరే అద్దంలో చూసుకోలేకపోతున్నారా..? బెల్లీ ఫ్యాట్ ను కరిగించుకునేందుకు ముప్పు తిప్పలు పడుతున్నారా..? డోంట్ వర్రీ మీకు ద్రాక్ష రసం అద్భుతంగా సహాయపడుతుంది. శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించే సామర్థ్యం ద్రాక్ష రసానికి ఉంది. రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే బెల్లీ ఫ్యాట్ మాయం అవ్వడమే కాదు మరెన్నో ఆరోగ్య లాభాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి ఇంతకీ ఆ లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ద్రాక్ష రసాన్ని ఎలాంటి చక్కర వేయకుండా ఇంట్లోనే తయారు చేసుకోండి. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో ద్రాక్ష రసాన్ని తీసుకోవాలి.రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసాన్ని తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ద్రాక్ష రసం శరీరంలో వేడిని పుట్టించి.. కొవ్వును వేగంగా కరిగిస్తుంది. కొద్దిరోజుల్లోనే మీ బాన పొట్టను ఫ్లాట్ గా మారుస్తుంది. అలాగే ద్రాక్ష రసంలో ఎన్నో రకాల మినరల్స్, విటమిన్స్ ఉంటాయి.ప్రస్తుత ఈ చలికాలంలో కచ్చితంగా ద్రాక్ష రసాన్ని తీసుకోవాలి. ద్రాక్ష రసంలో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ మన ఇమ్యూనిటీ పవర్ ను ఇంప్రూవ్ చేస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ద్రాక్ష రసం తాగడం వల్ల చలిని తట్టుకునే సామర్థ్యం లభిస్తుంది. చర్మం కూడా హెల్తీగా, హైడ్రేటెడ్ గా ఉంటుంది. అంతేకాదు రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. జీర్ణ క్రియ వేగవంతంగా పనిచేస్తుంది. తలనొప్పి, నీరసం, అలసట వంటివి ఉన్నప్పుడు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే వెంటనే రిలీఫ్ అవుతారు. ఫుల్ ఎనర్జిటిక్ గా మారతారు. ఇక ద్రాక్ష రసంలో ఉండే కాల్షియం విటమిన్ కె ఎముకలను సైతం దృఢంగా మారుస్తాయి.



# ఇవి తిన్నారంటే గుండె జబ్బులు రావు?



జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, కొవ్వు ఉండే పదార్థాలను తీసుకోవడం ఇంకా వ్యాయామం చేయకపోవడం వంటి కారణాల వల్ల చాలా మంది గుండె సంబంధిత సమస్యల బారిన పడుతున్నారు. అసలు వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యల బారిన పడుతున్నారు. కొందరు గుండె సమస్యల కారణంగా తమ ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. అయితే శరీర ఆరోగ్యం చక్కగా ఉండాలన్నా ఇంకా గుండె సమస్యలు మన దరి చేరకుండా ఉండాలన్నా మనం మన ఆహారపు అలవాట్లల్లో ఖచ్చితంగా చాలా మార్పులు చేసుకోవాలి. ఇక గుండె సమస్యలు రాకుండా ఉండాలంటే ముఖ్యంగా జంక్ ఫుడ్ కు, తీపి పదార్థాలకు, నూనెలో వేయించిన పదార్థాలకు చాలా దూరంగా ఉండాలి.కొవ్వు కలిగిన పదార్థాలకు బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా మంది ప్రోటీన్ అనేది మాంసాహారంలో ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. కానీ మాంసాహారాన్ని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తరుచూ మాంసాహారాన్ని తినడం వల్ల గుండె సమస్యలు అధికమవ్వడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి మాంసాహారానికి బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలను తీసుకోవాలి. పల్లీలు, రాజ్మా ఇంకా సోయాచిక్కుళ్లు వంటి ఆహారాల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలను తినడం వల్ల శరీరానికి కావల్సిన ప్రోటీన్ లభించడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా చాలా బాగా మెరుగుపడుతుంది.ఇంకా శరీరంలో కొవ్వు నిల్వలు తగ్గుతాయి. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇంకా అలాగే శరీరంలో ఎక్కువగా ఉండే కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవడానికి చాలా మంది కూడా అన్నాన్ని తీసుకోవడం మానేస్తున్నారు. అయితే అన్నానికి బదులుగా అంతే శక్తిని ఇచ్చే ఇతర ఆహారాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ విధంగా అన్నానికి బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి మంచి శక్తి లభిస్తుంది. ఇంకా కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు కూడా దరి చేరకుండా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# కొత్తిమీర జ్యూస్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే?

కొత్తిమీర వాడకం వల్ల మనం చేసే వంటలు చూడడానికి అందంగా ఉండడంతో పాటు మంచి వాసన వస్తూ చాలా రుచిగా ఉంటాయి.కొత్తిమీరతో కొత్తిమీర చట్నీ ఇంకా కొత్తిమీర రైస్ వంటి వాటిని కూడా తయారు చేస్తూ ఉంటాము.ఇక వంటల్లో కొత్తిమీరను వాడడం వల్ల రుచితో పాటు మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. దీనిలో మన శరీరానికి అవసరమయ్యే చాలా పోషకాలు ఉంటాయి. అయితే కొత్తిమీరని వంటల్లో వాడడానికి బదులుగా దీనిని జ్యూస్ గా చేసి తీసుకోవడం వల్ల మనం చాలా ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఇక కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది.అలాగే వైరస్, బ్యాక్టీరియాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. ఇంకా వాతావరణ మార్పుల కారణంగా చాలా మంది తరుచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడుతూ ఉంటారు. అలాంటి వారు కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్ ను తాగడం వల్ల గాయాలు ఇంకా దెబ్బలు త్వరగా మానుతాయి. అలాగే రక్తహీనత సమస్య తగ్గుతుంది. కంటి చూపు బాగా మెరుగుపడుతుంది. కీళ్ల నొప్పులు ఈజీగా తగ్గుతాయి. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో బాగా సహాయపడుతుంది. కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల దంతాలు ఇంకా చిగుళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎముకలు చాలా ధృడంగా తయారవుతాయి. ఇంకా అంతేకాకుండా కొత్తిమీర జ్యూస్ ను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఇంకా శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధితో బాధపడే వారు ఈ జ్యూస్ ను తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. ఇంకా అలాగే కొత్తిమీరతో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది. ఈ విధంగా కొత్తిమీర జ్యూస్ మన ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

మంగళవారం । మార్చి । 27 । 2024



# నరసాపురంలో రఘురామకు నిరాశ

- **పార్టీ నేత శ్రీనివాసవర్మకే ప్రాధాన్యం**

**ఏలూరు, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ఏలూరు, నరసాపురం లోక్‌సభ స్థానాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ,బీజేపీ,జనసేన కూటమి అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తయ్యింది. నరసాపురం లోక్‌సభ బీజేపీ అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాసవర్మను ఎంపిక చేసినట్లు పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. కైకలూరు బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ కామినేని శ్రీనివాసరావు పేరు దాదాపు ఖరారైంది. ఇక జనసేన నుంచి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధికారికంగా ప్రకటించింది. నరసాపురం లోక్‌సభ నుంచి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బీజేపీ పక్షాన రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నేత భూపతిరాజు శ్రీనివాస వర్మ అభ్యర్థిత్వాన్ని ఆదివారం రాత్రి అధికారికంగా ప్రకటించారు. ఈ స్థానం నుంచి పోటీకి నేతలు వర్మ, పాకా సత్యనారాయణ తదితరులు దరఖాస్తు చేసుకున్నారు. చివరకు సాధారణ కార్యకర్త నుంచి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగిన శ్రీనివాసవర్మకు చాన్స్ ఇచ్చారు. సాధారణ కార్యకర్త గుర్తింపు ఇదే నిదర్శనమని, అందరిని కలుపుకుని పోవడం ద్వారా కచ్చితంగా నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందడం ఖాయమని శ్రీనివాసవర్మ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, అమిత్ షా, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి తాను పొత్తులో భాగంగా ఏ పార్టీ అయినా పోటీ చేయడం ఖాయమని సిట్టింగ్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు విశ్వాసంతో ఉన్నారు. ఆయన పోటీ ఖాయమని కొందరు పందేలకు సైతం దిగారు. చివరి వరకు ఢిల్లీ బీజేపీ పెద్దలు రఘురామ వైపే ఉంటారని అందరూ భావించారు. దీనికి విరుద్ధంగా ఆయనకు పార్టీ పరంగా పోటీ చేసే అవకాశం చేజారింది. నరసాపురం పోటీకి తనకు అవకాశం రాకుండా సీఎం జగన్ అడ్డుపడ్డారని చెప్పారు. టిక్కెట్ రాకపోవడంతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశతో ఉన్నారు. ఆది నుంచి సీఎం జగన్ అవినీతిపైన, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపైన దండెత్తిన ఆయనకు అటు బీజేపీ గాని, ఇత ర పార్టీలు గాని అవకాశం లేకుండా చేయడం దారుణమని అంటున్నారు. నరసాపురం లోక్‌సభ స్థానం పరిధిలో ఆయన అభిమానులు సోమవారం నిరసనలు వ్యక్తం చేసే అవకాశం లేకపోలేదు. టీడీపీ,జనసేన,?బీజేపీ పొత్తులో భాగంగా కమలం పార్టీకి నరసాపురం పార్లమెంట్, కైకలూరు స్థానాలను కేటాయించారు. కైకలూరులో రాజకీయ అనుభవం వున్న మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ వైపే బీజేపీ అధిష్టానం మొగ్గు చూపించింది. మూడు పార్టీల కూటమి ఏర్పడినప్పటి నుంచి డాక్టర్ కామినేని పేరు కైకలూరులో పిక్స్ అయినట్లేనని అంతా భావించారు. తాజా సమాచారం మేరకు కామినేని అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేశారు. ఒక దశలో ఏలూరు లోక్‌సభ స్థానం బీజేపీ పక్షాన ఆశించిన తపనా చౌదరిని ప్రత్యామ్నాయంగా కైకలూరు అసెంబ్లీ స్థానానికి వెళతారా అని పార్టీ పెద్దలు కోరారు. అయితే తాను ఎంపీ స్థానంలో మాత్రమే పోటీ చేస్తానని స్పష్టం చేశారు. కాని, టీడీపీ ఏలూరు లోక్‌సభ అభ్యర్థిగా పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రి అధికారికంగా విడుదల చేసింది. ఇప్పటికే ఆయా అభ్యర్థులను పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పిలిచి ఎన్నికల నియమావళిని అందజేసి ప్రచారం చేసుకోవాలని పవన్ ఆదేశించారు. తాజాగా ఉంగుటూరు అసెంబ్లీ స్థానం నుంచి పత్సమట్ల ధర్మరాజు, పోలవరం నుంచి చిర్రి బాలరాజు, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాసు, నరసాపురం నుంచి బొమ్మిడి నాయకర్, నిడదవోలు నుంచి కందుల దుర్గేష్ పోటీ చేస్తున్నట్లు జాబితా ప్రకటించారు. వీరంతా ఇప్పటికే క్షేత్ర స్థాయిలో ఉమ్మడి కూటమి అభ్యర్థులుగా ప్రచారంలో తలమునకలై ఉన్నారు. పార్టీ సైతం ఇక అధికారికంగా ప్రకటించడంతో ఉన్న చిక్కులన్ని వీడినట్లు అయ్యింది. ఓ వైపు బీజేపీ మరోవైపు టీడీపీ, జనసేన తమకు కేటాయించిన స్థానాల్లో అభ్యర్థుల జాబితాను పూర్తిగా ప్రకటించింది.

# టిక్కెట్ రాకుండా జగన్ కుట్రలు

- **బిజెపి నేతలతో కలసి అమలు**
- **నరసాపురం ఎంపి రఘురామ వ్యాఖ్యలు**

**అమరావతి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

తాను మరోసారి నరసాపురం నుంచి బరిలోకి దిగాలని భావించిన ఎంపీ రఘురామకృష్ణరాజుకు నిరాశే ఎదురైంది. ఏపీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా ఈ సీటును బీజేపీకి కేటాయించగా.. భూపతిరాజు శ్రీనివాసవర్మకు అవకాశం దక్కింది. తనకు దక్కకపోవడంపై ఎంపీ రఘురామ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను తాత్కాలికంగా ఓడిపోయానని, అందుకు కారణం ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఆరోపించారు. తనకు నరసాపురం టికెట్ రాకుండా అడ్డుకుంటాడని అనుమానం ఉండేదని, ఇప్పుడు అది నిజమైందన్నారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేసిన రఘురామ పలు విషయాలు షేర్ చేసుకున్నారు. గత నాలుగేళ్లుగా తనను జగన్ టార్గెట్ చేశారని, ఇప్పుడు తనకు నరసాపురం ఎంపీ టికెట్ రాకుండా చేశారని ఏపీ సీఎంపై ఆరోపణలు చేశారు. రాబోయే రోజుల్లో ప్రజాబలంతో, ప్రజల అండతో ప్రతి ఒక్కరితో అడుగులు వేయించి రాజకీయంగా జగన్‌ను అథఃపాతాళానికి తొక్కేయకపోతే తన పేరు రఘురామకృష్ణరాజే కాదన్నారు. ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు సహకారంతో ఏపీ సీఎం జగన్ తనకు నరసాపురం టికెట్ రాకుండా అడ్డుకున్నారని రఘురామ పదే పదే వ్యాఖ్యానించారు. తాను నరసాపురం నుంచి పోటీ చేస్తానా, వేరే స్థానం చేస్తానా అనేది త్వరలో వెల్లడిస్తామన్నారు. తనను కొన్ని పార్టీలకు దూరం చేయాలని చేసే కుట్రలో జగన్ తాత్కాలికంగా సక్సెస్ అయ్యారని రఘురామ పేర్కొన్నారు. తనకు నరసాపురం టికెట్ రాలేదని ముందే తెలియడంతో అభ్యర్థుల ప్రకటనకు కొంత సమయానికి ముందే సిట్టింగ్ ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో జగన్ అనుకున్నది జరగదని, కూటమి విజయం తథ్యమని ఎంపీ రఘురామ అన్నారు. ఆ పార్టీకి ఓటు వేస్తే వైసీపీకి ఓటు వేసినట్లేనని జనాలకు భ్రమ కల్పిస్తున్నారని అభిప్రాయపడ్డారు. గత నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేశాను.. నిజంగా పదవే అనుభవించాలని భావిస్తే... నాలుగేళ్లపాటు ఢిల్లీలో ఉంటూ అజ్ఞాతవాసం గడపాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పార్టీలకు తనను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నా, ఆ కుట్రల్ని త్వరలోనే తిప్పి కొడతామన్నారు. తనకు టికెట్ రాకపోవడంపై ఎంతోమంది ఆందోళన చెంది, తనకు ఫోన్లు చేశారని, మెస్సేజ్ చేశారని చెప్పారు. తాత్కాలికంగా తాను వెనకడుకు వేస్తున్నానని, మళ్లీ అంతే వేగంగా ముందడుగులు వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. నరసాపురంలో బీజేపీ నేత, కూటమి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ విజయం సాధించాలని ఆకాంక్షించారు. సీఎం జగన్ గతంలో నన్ను అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో హత్యాయత్నం చేసి విఫలమయ్యారు. పోలీస్ ఉన్నతాధికారుల సహాయంతో నన్ను లేపేయాలని చూశారు. నియోజకవర్గానికి, సొంత ప్రాంతానికి రాకుండా అడ్డుకున్నారు. జగన్ నన్ను డిస్‌క్వాల్గి÷ చేయాలని చూశారు. అప్పుడు జగన్ కు విజయం దక్కలేదు. కానీ నేడు నాకు నరసాపురం టికెట్ రాకుండా చూడటంలో జగన్ తాత్కాలికంగా విజయం సాధించారు. నా ఓటమిని అంగీకరిస్తున్నాను. చంద్రబాబుతో కలిసి పనిచేయాలన్న ఉద్దేశంతో వేరే ఆలోచనలు చేయడం లేదు. సొంత బాబాయి వివేకా హత్య, అమరావతి రైతులకు చేసిన అన్యాయం లాంటి ఎన్నో చూసిన తరువాతే జగన్‌పై తిరుగుబాటు చేశాను. గత్యంతరం లేని పరిస్థితుల్లో పార్టీలు కొన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కానీ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారు. వైసీపీ నేతలకు అధికారం దూరం చేసేందుకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తానని' ఎంపీ రఘురామకృష్ణరాజు స్పష్టంచేశారు.

# శ్రీశైలంలో సాంప్రదాయ బద్ధంగా గిరి ప్రదక్షిణ

## అమ్మవారికి లక్ష కుంకుమార్చన

**అమరావతి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

నంద్యాల జిల్లా శ్రీశైలంలో పాల్గుణ శుద్ధ పౌర్ణమి కావడంతో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారి శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం ఘనంగా నిర్వహించింది. సాయంత్రం స్వామి అమ్మవార్ల మహామంగళ హారతుల అనంతరం ఉత్సవమూర్తులను పల్లకీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మప్రచార రథంలో ఊరేగింపుగా గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఆలయ ఏఈవో హరిదాస్ అర్చకులు ప్రారంభించారు. ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమై గంగాధర మండపము, అంకాళమ్మ ఆలయం, నందిమండపము, గంగాసదనము, బయలు వీరభద్రస్వామి ఆలయం పంచమఠాలు, మల్లమ్మ కన్నీరు పుష్కరిణి వద్దకు చేరుకొని తిరిగి నంది మండపము మీదుగా ఆలయ మహద్వారములోకి చేరుకోవడంతో శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం ముగిసింది. క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ గిరి ప్రదక్షిణలో వందలాది మంది భక్తులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ ముగిసిన అనంతరం పాల్గుణ పౌర్ణమి సందర్భంగా శ్రీభ్రమరాంబికాదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ లక్ష కుంకుమార్చనలో భక్తులు పరోక్షసేవగా కూడా పాల్గొనే అవకాశం దేవస్థానం కల్పించింది. ఈ లక్ష కుంకుమార్చనలో ముందుగా పూజాసంకల్పం కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను చేసి ఇతర పూజకైకర్యాలు నిర్వహించారు ఆలయ అధికారులు.

# ఈనెల 30నుంచి పవన్‌కల్యాణ్ ఎన్నికల ప్రచారం

**పిఠాపురంలో జనసేనాని షెడ్యూల్ ఖరారు**

**అమరావతి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే ఆయా పార్టీలు అభ్యర్థులను ప్రకటించేశాయి. అభ్యర్థులు కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఏపీలో అధికార పార్టీ వైసీపీ ఒంటరిగా బరిలోకి దిగుతుంటే%రా% టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడిగా బరిలోకి దిగుతున్నాయి.వైసీపీ అన్ని సీట్లకు అభ్యర్థులను ప్రకటించేసింది. ఇక కూటమి మాత్రం కొన్ని సీట్లు మినహా మిగతా అభ్యర్థులను ప్రకటించేశాయి. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తున్నారు.. ఇక జనసేనాని కూడా రంగంలోకి దిగుతున్నారు. ఆయన పోటీ చేస్తున్న పిఠాపురంలో ఎన్నికల ప్రచారం చేసేందుకు షెడ్యూల్ ఖరారైంది. కాకినాడ జిల్లా పిఠాపురంలో ఈ నెల 30 నుంచి పవన్‌కల్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈనెల 30 నుంచి మూడు రోజుల పాటు ఆయన పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 30న నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అలాగే శ్రీపాద వల్లభుడుని పవన్ దర్శించుకోనున్నారు. 31న ఉప్పాడ సెంటర్‌లో వారాహి యాత్ర బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఇక ఏప్రిల్ 1వ తేదీన పార్టీలో చేరికలు, నియోజకవర్గంలోని మేధావులతో సమావేశం కానున్నారు. మూడు రోజులు కూడా పిఠాపురంలోనే పవన్‌కల్యాణ్ బస చేయనున్నారు.ఇక మే 13న ఆంధ్రప్రదేశ్‌లో ఒకే విడతలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. 175 అసెంబ్లీ స్థానాలకు, 25 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో పవన్‌కల్యాణ్ పోటీ చేస్తున్నారు. ఇక వైసీపీ అధినేత జగన్ కూడా ఈనెల 27 నుంచి బస్సు యాత్ర చేస్తున్నారు. ఇలా రాష్ట్రమంతా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

# రైతు సమస్యలు తీర్చడంలో ఘోరంగా విఫలం

- **నీళ్లు లేక అల్లాడుతున్న రైతాంగం**
- **బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. మాజీ మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పెద్ది సుదర్శన్ రెడ్డిలతో క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లినట్లు తెలిపారు. లక్ష్మీభాయి తండాకు వెళ్లినప్పుడు రైతుల కళ్లల్లో కన్నీళ్లు, ఆవేదన తాము ప్రత్యక్షంగా చూశామన్నారు. ఒకరైతు సత్తెమ్మ పొలంలోకి వెళ్లి చూడగా 4 బోర్లు వేస్తే చుక్క నీరు పడలేదు. బావుల పూడిక తీసేందుకు క్రేన్లను అద్దెకు తీసుకుంటున్నారు. దాదాపు రూ.4 లక్షల రూపాయాలు అప్పు అయిందని, తమ దృష్టికి వచ్చిందన్నారు. లక్ష్మీ అనే రైతు 6 బోర్లు, జంకు 9 బోర్లు, శివశంకర్ 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు సరిగా రాక.. మరోవైపు ప్రభుత్వం నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, గత 10 ఏళ్లలో తమకు ఇలాంటి పరిస్థితి తొలిసారి వచ్చిందని తండా వాసులు చెప్పినట్లు గుర్తుచేశారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'కేవలం 3 నెలల కాంగ్రెస్ పాలన చూస్తే, ప్రజా సమస్యలు వీరికి పట్టవని తేలిపోయింది. కాంగ్రెస్ పాలనలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం. కానీ ప్రజల దృష్టి మరల్చేందుకు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ నీటి నిర్వహణ లేక, రైతు బంధు రాకపోవడం, కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు రాదో తెల్వక రైతులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. నీళ్లు లేక పంటలు ఎండపోవడం, వడగళ్ల వాన, అకాల వర్షాలతో మొత్తం 20 లక్షల ఎకరాలకు పైగా పంటలకు నష్టం వాటిల్లింది. రైతులను కలిసిన మంత్రి ఉన్నాడా. లేక రైతులకు ప్రభుత్వం ఉందని అధికారులను పంపించి అయినా భరోసా కల్పించారా అని ప్రశ్నించారు. గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఒక్కరైతు కూడా బోర్లు వేయలేదు. కానీ కాంగ్రెస్ వంద రోజుల పాలనలో బోర్లు వేసి అప్పులై ఆత్మహత్యలు, కొత్త మోటార్లు కొనుక్కోవడం, క్రేన్లు తీసుకొచ్చి ఖర్చు చేయడం చూస్తున్నాం. డబ్బులు చెల్లించాలని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు పంపిస్తోందని' ఓ వీడియోను సైతం ప్రదర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తమకు సంబంధం లేదని అధికారులు చెప్పినట్లుగా ఉన్న వీడియోను హరీష్ రావు మీడియా ఎదుట ప్రదర్శించారు. రంగారెడ్డిలో అప్పులు కడతారా, లేక కేసులు పెట్టాలా అని బ్యాంకు అధికారులు ప్రజల్ని, రైతుల్ని వేధిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి సూచనలు ఇవ్వకపోవడమే కారణమని చెప్పారు. రైతుల కోసం మేనిఫెస్టోలో పేర్కొన్న ఏ హామీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. 2 లక్షల రుణమాఫీ మోసం, రైతులకు, కౌలు రైతులకు ఏకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12000, వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ పెద్ద దగా అని హరీష్ రావు మండిపడ్డారు.

# తిరుపతి సీటుపై పునరాలోచించాలి

**అమరావతి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

తిరుపతి అసెంబ్లీ స్థానాన్ని జనసేనకు కేటాయింపుపై పునరాలోచించుకోవాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ.. తిరుపతి అసెంబ్లీ స్థానాన్ని సుగుణమ్మకే కేటాయించాలంటూ స్థానిక టీడీపీ నేతలు ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తోన్న విషయం విదితమే కాగా.. ఈ రోజు ఆమె మాట్లాడుతూ.. అహర్నిశలు టీడీపీ అభివృద్ధి కోసం పని చేశాను అన్నారు.. చంద్రబాబు సర్వేలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. ఎక్కడి నుంచో వచ్చిన వారికి మద్దతు పలకమంటే నేను అంగీకరించినా.. పార్టీ కేడర్ అంగీకరించడం లేదన్న ఆమె.. తిరుపతి అభ్యర్థిపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పునరాలొచిస్తారని నమ్ముతున్నాను అన్నారు.ఇక, టీడీపీ, జనసేన కీలక నేతలు తిరుపతి అసెంబ్లీ స్థానంపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు సుగుణమ్మ.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో అనునిత్యం పోరాటం చేశాం.. కానీ, ఇప్పుడు వైసీపీ నుంచి వచ్చిన వారికే టికెట్ కేటాయిస్తే జనం అంగీకరించడం లేదన్నారు.. తిరుపతిలో వైసీపీ నేతల ఆగడాలపై అడుగడుగునా ఎండగట్టాం అని గుర్తుచేసుకున్నారు.. అయితే, తనకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు.. తిరుపతికి మా కుటుంబం చేసిన పనులను గుర్తుచేశారు. ఇక, మీడియా సమావేశంలో కన్నీటి పర్యంతం అయ్యారు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ.

# హోలీ పండగవేళ విషాదం

**ఆసిఫాబాద్, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. నదిలో స్నానానికి వెళ్లి నలుగురు యువకులు గల్లంతయ్యారు.. ఈ విషాదకర సంఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హోలీ ఆడిన అనంతరం నలుగురు యువకులు వార్దా నదిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. నలుగురు కూడా మండల కేంద్రంలోని నదిమాబాద్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సీటు కోసం పోతిన మహేష్ నిరాహార దీక్ష

**అమరావతి, మార్చి25(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ–జనసేన–బీజేపీ మధ్య ఎన్నికల పొత్తు కొన్ని స్థానాల్లో చిచ్చు పెడుతుంది.. కొన్ని నియోజకవర్గాల్లో రెండు, మూడు పార్టీలకు చెందిన బలమైన నేతలు ఉండడం కూడా దీనికి కారణం అవుతుంది.. దీంతో.. అంతా నాకంటే.. నాకే అంటూ సీటు కోసం పట్టుపడాల్సిన పరిస్థితి వచ్చింది.. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీటు తనకే కేటాయించాలంటూ జనసేన పార్టీ కార్యకర్తలతో కలిస.. ఆ పార్టీ అధికార ప్రతినిధి పోతిన మహేష్ నిరాహార దీక్షకు దిగారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.పశ్చిమ నియోజకవర్గంలో నేను లోకల్.. కూటమిలో భాగంగా నాకే సీటు కేటాయించడమే న్యాయం అన్నారు పోతిన మహేష్.. గత 5 సంవత్సరాల నుంచి కష్టపడి పని చేశాం.. నాతో పాటు పశ్చిమ నియోజకవర్గం ప్రజలు కష్టపడ్డారన్న ఆయన.. పశ్చిమ నియోజకవర్గంలో కొండా ప్రాంతల అభివృద్ధికి జనసేన పార్టీ పాటుపడిందన్నారు. ఈ పశ్చిమ నియోజకవర్గంలో ఆణువణువూ నాకు తెలుసు అన్నారు. జనసేన పార్టీ తప్ప ఎవరికీ సీటు ఇచ్చినా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో పోటీ పడలేరన్నారు. ఇక్కడ ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్ ను వేరే నియోజకవర్గానికి పంపించిది మా పోరాటవల్లే కదా? అని ప్రశ్నించారు. ఇక, నాకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ మీద నమ్మకం ఉందన్నారు.. పవన్ కల్యాణ్ 2వ లిస్ట్ లో నా పేరు ఉంటుంది అని చెప్పారు.. ఆయన చెప్పడం వల్లే నా దూకుడు పెంచాను.. పశ్చిమ నియోజకవర్గం ప్రజలు అందరూ కోరుకుంటున్నారు.. నాకు సీటు ఇవ్వడమే నాయ్యం అన్నారు పోతిన మహేష్..

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# ప్రియుడితో తాప్సీ రహస్య వివాహం

సౌత్, నార్త్ ఇండస్ట్రీల్లో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సొట్టబుగ్గల సుందరి తాప్సీ పన్ను బాలీవుడ్‌లో కథానాయిక ప్రాధాన్యం ఉన్న పాత్రలకు ముందు వరుసలో ఉంటుంది. తెర బయట సైతం ధైర్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తుంటుందన్న పేరుంది ఆమెకు. కాగా, తాజాగా ఈ పంజాబీ భామ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తోంది. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్, డెన్మార్క్ బ్యాడ్మింటన్ ఆటగాడు మాథియాస్ బో ను రహస్యంగా పెళ్లాడినట్లు సమాచారం. మార్చి 23న ఉదయ్‌పూర్‌లో ఈ ప్రేమ జంట వివాహబంధంతో ఒక్కటైనట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మార్చి 20న ప్రీ వెడ్డింగ్ వేడుకలు జరిగినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు మాత్రమే వీరి వివాహానికి హాజరైనట్లు సమాచారం. త్వరలో ముంబైలో తమ స్నేహితులకు గ్రాండ్‌గా పార్టీ ఇవ్వనున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తాప్సీకి అత్యంత సన్నిహితులు షేర్ చేసిన ఫొటోలు వీరి పెళ్లి వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. తాప్సీ బెస్ట్ ఫ్రెండ్, ప్రొడ్యూసర్ కనిక, బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ వివాహానికి హాజరైనట్లు తెలుస్తోంది. వారు షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు పెళ్లి విషయంపై తాప్సీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. కాగా, మాథియాస్ బోతో తన ప్రేమ గురించి తాప్సీ ఇటీవలే బయట పెట్టిన విషయం తెలిసిందే. దాదాపు పదేళ్ల నుంచి మాథియాస్ బోతో ప్రేమలో ఉన్నానని చెప్పింది. 'దక్షిణాది నుంచి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన తొలినాళ్లలోనే అతడితో పరిచయమైంది. ఇన్నేళ్ల కాలంలో మా బంధం మరింతగా బలపడుతూ వచ్చింది. అయితే మా ప్రేమ వ్యవహారం గురించి ఇప్పటివరకు నేను ఎక్కడా మాట్లాడలేదు. ప్రేమ, పెళ్లి విషయంలో నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. మాథియాస్ బోతో నేను చాలా సంతోషంగా ఉన్నా. బ్రేకప్ చెప్పేసి మరో బంధంలో అడుగుపెట్టాలనే ఆలోచన ఏ రోజూ రాలేదు' అని చెప్పుకొచ్చింది తాప్సీ.





# నటనలో దిట్ట ప్రియమణి

ఫ్యామిలీ మాన్ సీరిస్‌లో అద్భుత నటన

ఏ భాషలో నటించినా తన నేటివిటీ ఉన్నట్లుగా నటించే నటీమణుల్లో ప్రియమణి ఒకరు. ఎందరో పరభాషా నటీమణులు తెలుగు చిత్ర పరిశ్రమలోకి వచ్చారు, కానీ అందులో తెలుగు కొందరు మాత్రమే నేర్చుకున్నారు. కానీ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, హిందీ ఇన్ని భాషలు అతి సునాయాసంగా మాట్లాడుతూ, అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్న నటి మాత్రం ఎవరైనా ఉంటే అది కేవలం ప్రియమణి మాత్రమే. టు తెలుగు సినిమాలే కాకుండా, అటు తమిళం, మలయాళం, హిందీ సినిమాలు కూడా అప్పడప్పడూ చేస్తూ తనకంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్న నటి ప్రియమణి. ఈమధ్యనే ఓటిటి లో కూడా తన ప్రతాపం చూపిస్తూ, అక్కడ కూడా పెద్ద విజయం సాధించారు అనే చెప్పాలి. మనోజ్ బాజ్ పేయి తో 'ఫ్యామిలీ మాన్' సిరీస్ లో తనదైన నటన చూపించి అందరినీ అబ్బుర పరచిన నటి ప్రియమణి. అందుకే అదే సిరీస్ రెండో సీజన్ లో కూడా ప్రియమణి కి మంచి ప్రాధాన్యమైన పాత్ర ఇచ్చారు దర్శకుడు రాజ్ డీకే లు. తెలుగులో ఆహా ఓటిటి ఛానెల్ 'భామా కలాపం' అనే సినిమాని ప్రియమణి ప్రధాన పాత్రలో తీశారు. అది విజయవంతం అయింది. దానికి సీక్వెల్ గా 'భామా కలాపం 2' అనే ఇంకో సినిమా కూడా ఈమధ్యనే విడుదల చేశారు. ఇది కూడా విజయవంతం అయింది. ఈ రెండు సినిమాలు కేవలం ప్రియమణి తన ప్రతిభతో విజయవంతం అయేట్టు చేయగలిగారు. గత నెలలో విడుదలైన 'ఆర్టికల్ 370' అనే సినిమాలో కూడా నటించి మెప్పించింది. అందులో ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసే జాయింట్ సెక్రెటరీగా ప్రియమణి నటించింది. ఈ సినిమా థియేటర్స్ లో కూడా విడుదలైంది, మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇది రాజకీయ నేపథ్యంలో తీసిన సినిమా. ఇప్పుడు 'మైదాన్' అనే హిందీ సినిమాలో కూడా చేస్తున్న ప్రియమణి, ఒక తమిళ సినిమా, కన్నడ సినిమా కూడా చేస్తోంది. ప్రముఖ నటి విద్యా బాలన్ కి ప్రియమణి కజిన్ అవుతుంది. అలాగే ప్రియమణి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలు చాలా చక్కగా మాట్లాడే నటి ప్రియమణి. ఇన్ని భాషలు మాట్లాడే నటులు చాలా అరుదుగా వుంటారు. అలాగే జాతీయ ఉత్తమ నటితో పాటు, తన నటనకి ఎన్నో అవార్డులు గెలుచుకున్న నటి ప్రియమణి.

# నటనలో దూసుకుపోతున్న శ్రీలీల

తెలుగునాట వరుస చిత్రాలతో దూసుకుపోతోంది కథానాయిక శ్రీలీల. తాజాగా చైన్నైలో ఓ కళాశాల వార్షికోత్సవానికి హీరో శివ కార్తికేయన్‌తో కలిసి శ్రీలీల గెస్ట్‌గా హజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టాలీవుడ్‌లో అగ్రభాగాన దూసుకుపోతున్న కథానాయిక శ్రీలీల. పూజా హెగ్డే,రష్మిక మందన్నా వంటి వారిని వెనక్కి నెట్టి తెలుగు నాట వరుస చిత్రాలతో దూసుకుపోతూ హయ్యెస్ట్ పేయిడ్ కథానాయికగా పేరు సంపాదించింది. సంక్రాతికి విడుదలైన గుంటూరు కారం సినిమాలో చివరి సారిగా కనిపించిన శ్రీలీల ప్రస్తుతం ఒక్క పవన్ కల్యాణ్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో మాత్రమే నటిస్తోంది. తన డాక్టర్ కోర్స్గ ÷నైల్ స్టేజస్‌లో ఉండడంతో సినిమాలకు కాస్త విరామం ప్రకటించింది. అడపాదడపా ఈ మధ్య ఎక్కువగా ప్రైవేట్ కార్యక్రమాలలో మాత్రమే కనిపోస్తోన్న ఈ ముద్దుగుమ్మ చాలా జ్యెవెలరీ, బట్టల షాప్‌లకు అంబాసిడర్‌గా సైన్ చేసింది. ప్రకనటల్లోనూ తానే ముందుంటోంది. తాజాగా చైన్నైలో ఓ ప్రైవేట్ మెడికల్ నిర్వహించిన వార్షికోత్సవానికి తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్‌తో కలిసి శ్రీలీలగెస్ట్‌గా హజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com